# ప్రభుత్వ వైద్యం పట్ల ప్రజలలో విశ్వాసం పెంచాలి

త్వరలోనే బూర్గంపాడు ఆసుపత్రి నూతన భవనాల నిర్మాణానికి శ్రీకారం

పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు



4లో

సూర్య 18వ వసంతంలోకి...
www.suryaa.com
ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం
మంగళవారం 24, సెప్టెంబర్ 2024
8 పేజీలు





# అర్హులైన పేదలందరికీ రేషన్,హెల్త్ కార్డులు ఇస్తాం

త్వరితగతిన ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారులు ఎంపిక

ఇల్లెందులో మంత్రి పొంగులేటి విస్తృత పర్యటన

ఇల్లందు,సూర్య (మేజర్ న్యూస్)- రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్ , సమాచార పౌర సంబంధాల శాఖా మాత్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సోమవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ఇల్లందు నియోజవర్గంలో విస్తృతంగా పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసారు. ఇల్లెందు మండలంలోని ముకుందాపురం నుంచి కట్టుగూడెం వరకు రూ.5 కోట్ల వ్యయంతో నిర్మాణం చేయబోతున్న బిటీ రోడ్డు,మోడీ కుంట నుంచి రామచంద్రారావు పేట వరకు రూ. 50 లక్షలతో నిర్మాణం చేయబోతున్న బిటి రోడ్డుకు, ఇల్లందు పట్టణంలో రూ.1 కోటితో నిర్మాణం చేయబోతున్న స్విమ్మింగ్ పూల్‌కు, బుగ్గ బాబు రిటైనింగ్ వాల్ నిర్మాణం, ఆడిటోరియం నిర్మాణం, ఫౌంటెన్ల నిర్మాణం, మోడల్ మార్కెట్ ప్రహరీ గోడ నిర్మాణం, ఆర్ అండ్ ఆర్ కాలనీలో రూ.1.30 కోట్ల వ్యయంతో పార్కుకు ఆయన శంకుస్థాపన చేశారు.

2లో





# రైతుల సంక్షేమం అజెండాగా ప్రజా ప్రభుత్వం కృషి

నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ యార్డు కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర మంత్రులు తుమ్మల నాగేశ్వర రావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి

- రైతుల పూర్తి ప్రీమియం ప్రభుత్వమే చెల్లించి పంటల బీమా పథకం అమలు
- మద్దులపల్లి మార్కెట్ పూర్తి చేసేందుకు 20 కోట్లు మంజూరు
- రైతుల సంక్షేమమే లక్ష్యంగా మార్కెట్ కమిటీ పని చేయాలి
- వరద బాధితులకు సంపూర్ణ సహాయం అందించే దిశగా చర్యలు
- అక్టోబర్ నెలలో నూతన రేషన్ కార్డుల జారీ, ఇందిరమ్మ ఇండ్ల పథకం ప్రారంభం

ఖమ్మం, (సూర్య బ్యూరో) : రైతుల సంక్షేమం అజెండాగా ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని రాష్ట్ర మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి లు అన్నారు. సోమవారం మంత్రులు నేలకొండపల్లి లో నిర్వహించిన వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గం ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పాల్గొన్నారు.మంత్రుల సమక్షంలో నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షుడుగా నియమించబడిన సీతారాములు, ఉపాధ్యక్షులుగా నియమితులైన సురేష్, ఇతర పాలకవర్గ సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు.

2లో

# విద్యార్థులు పట్టుదలతో చదివి ఉన్నత స్థాయికి ఎదగాలి..

మండలంలో విస్తృతంగా పర్యటించిన ఎమ్మెల్యే..

ఇంటింటికి తిరుగుతూ కళ్యాణ లక్ష్మి, సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ..

అశ్వరావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ..



4లో

# మాజీ సర్పంచ్ భర్త అనుమానస్పద మృతి

- గుత్తి కోయలు కొట్టి చంపారని కుటుంబ సభ్యుల ఆరోపణ
- దర్యాప్తు చేస్తున్న పోలీసులు

లక్ష్మీదేవి పల్లి,సూర్య (మేజర్ న్యూస్ )- మండలంపరిధిలోని గంగ్ర బంధం గ్రామంలో నివాసం ఉంటున్న ఉమ్మడి గ్రామపంచాయతీ బంగారు చిలక కు సర్పంచ్ గా చేసిన మాజీ సర్పంచ్ తాటి రాధా భర్త తాటి వెంకటేశ్వర్లును సోమవారం గుత్తి కోయలు కొట్టి చంపినట్లుగా కుటుంబ సభ్యులతో పాటు గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. వివరాల్లోకి వెళ్తే.. పొలాల్లో కోతుల బెడద ఎక్కువగా ఉండడంతో రోజు వెంకటేశ్వర్లు ఉదయం ఏడు గంటలకే కుక్కను తీసుకొని గుత్తి కోయ గుంపు మీద గా తన పొలాల్లకి వెళ్లి కుక్కను వదిలేసి మళ్లీ తిరిగి వెంటనే ఇంటికి వచ్చి వెళుతుంటాడు. కానీ ఈరోజు పొలం నుండి తిరిగి ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు పొలం దగ్గర వెళ్లి చూశారు. అక్కడ కూడా లేకపోవడంతో గుత్తి కోయకు సంబంధించిన కొందరు వెంకటేశ్వర్లు మా గుంపులోనే చనిపోయి ఉన్నాడని కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చారు.



2లో

# రైతుల సంక్షేమం అజెండాగా ప్రజా ప్రభుత్వం కృషి







మొదటి పేజీ తరువాయి

ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ గతం కంటే మెరుగ్గా రైతులు, పేదల సంక్షేమానికి ప్రజా ప్రభుత్వంలో పాటు పడతామని అన్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన మొదటి సంవత్సరంలోనే 31 వేల కోట్ల రుణమాఫీ చేసిన ఏకైక ప్రభుత్వం తెలంగాణ మాత్రమే నని అన్నారు. మన రాష్ట్రంలో ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ రైతులకు ఇచ్చిన హామీ మేరకు 2 లక్షల రుణమాఫీ క్రింద 18 వేల కోట్లను మాఫీ చేశామని మంత్రి తెలిపారు. 2 లక్షల పైన ఉన్న రుణాలు ఉన్న రైతులకు షెడ్యూల్ ప్రకటించి రుణమాఫీ పూర్తి చేస్తామని అన్నారు. రుణమాఫీ పూర్తయిన రైతులకు కొత్త అప్పులు వస్తాయని అన్నారు. తెల్ల రేషన్ కార్డు లేని రైతు లను కుటుంబ సర్వే ద్వారా నిర్ధారణ చేసి రుణమాఫీ పథకం వర్తింప చేస్తామని అన్నారు. దేశంలో అత్యధికంగా వరి పండించే రాష్ట్రంగా తెలంగాణ నిలిచిందని, సన్నాలు పండించే రైతులకు క్వింటాళ్ల 500 రూపాయల బోనస్ ప్రకటించామని అన్నారు. రైతుల పంటలకు కూడా పంటల బీమా ప్రీమియం ప్రభుత్వమే చెల్లిస్తుందని మంత్రి తెలిపారు. రుణమాఫీ పథకం తర్వాత రైతు భరోసా పథకం అమలు అవుతుందని అన్నారు. క్వింటాల్ కు వెయ్యి రూపాయలు నష్టం వచ్చినప్పటికీ తడిచిన పెసర్లను మద్దతు ధర పై కొనుగోలు చేశామని తెలిపారు. మొక్కజొన్నలు, సోయా, పొద్దు తిరుగుడు, కందులు, ఎర్ర జొన్నలు మొదలగు పంటలకు మార్కెట్ లో ధర లేని సమయంలో వేల కోట్ల నష్టం వచ్చినప్పటికీ రైతులను నిలబెట్టాలని మద్దతు ధరకు కొనుగోలు చేస్తున్నామని మంత్రి తెలిపారు. నేలకొండపల్లి మార్కెట్ మంచి పనితీరు కనబరుస్తుందని, దీని అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందజేయడం జరుగుతుందని మంత్రి తెలిపారు. పాలేరు నియోజకవర్గంలో మంజూరు చేసిన మద్దులపల్లి మార్కెట్ పూర్తి చేసేందుకు 20 కోట్ల మంజూరు చేశామని మంత్రి తెలిపారు. అమెరికా రోడ్ల మాదిరిగా ఖమ్మం రోడ్లను తీర్చిదిద్దుతున్నామని అన్నారు. ఖమ్మం చుట్టూ రింగ్ రోడ్డు వస్తుందని అన్నారు. ప్రతి నెల 400 కోట్లు ఖర్చు చేసి మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించామని అన్నారు. భక్త రామదాసు ఎత్తిపోతల పథకం పూర్తి చేసి 70 వేల ఎకరాల సాగునీరు అందించామని అన్నారు. కరువు ప్రాంతంగా ఉన్న పాలేరు నియోజకవర్గాన్ని అత్యంత సాగునీరు వసతి కలిగిన ప్రాంతంగా తీర్చిదిద్దామని అన్నారు. పాలేరు నియోజకవర్గంలో ఉన్న నదుల మీద చెక్ డ్యాంలు, బ్రిడ్జి లు కట్టామని అన్నారు. ఇంటింటికి నల్లా పెట్టి త్రాగునీరు అందించామని అన్నారు. పామాయిల్ సాగు చేసి మరింత లాభం పొందాలని మంత్రి తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గంగా ప్రమాణం చేసిన నాయకులకు శుభాకాంక్షలు తెలుపుతూ, రైతులకు ఏ కష్టం వచ్చినా పార్టీలకతీతంగా అక్కున చేర్చుకొని పనిచేయాలని, వచ్చిన పదవికి మంచి పేరు తెచ్చుకోవాలని మంత్రి సూచించారు. సెప్టెంబర్ మొదటి వారంలో కురిసిన భారీ వర్షాల కారణంగా ఉమ్మడి ఖమ్మం జిల్లా, వరంగల్ జిల్లా, సూర్యాపేట, నల్గొండ జిల్లాలు నష్టపోయాయని అన్నారు. సీఎం వరద ప్రాంతాలలో పర్యటించి పునరావాస చర్యలు, వరద సహాయక చర్యలు పర్యవేక్షించారని, కేంద్ర ప్రభుత్వం నుంచి రూపాయి సహాయం రాకపోయినా, నష్టపోయిన ప్రతి ఇంటికి 16,500 రూపాయల ఆర్థిక సహాయం పంపిణీ చేశామని అన్నారు. వరదల వల్ల నష్టపోయిన ప్రతి ఎకరానికి 10 వేల పరిహారం అందజేస్తామని అన్నారు. వరదల వల్ల నీటిపారుదల రంగంలో అనేక చెరువులు, సాగర్ కాలువ 4 చోట్ల దెబ్బ తిన్నప్పటికీ యుద్ధ ప్రాతి పదికన పునరుద్ధరణ పనులు పూర్తి చేశామని అన్నారు. పాలేరు దిగువన ఉన్న రైతాంగానికి కూడా సాగు నీరు అందిస్తామని అన్నారు. చెరువుల ఎఫ్.టి.ఎల్, బఫర్ జోన్లలో పెద్ద పెద్ద బంగ్లాలు కట్టుకున్న బడా బాబుల నిర్మాణాలపై హైకోర్టు అనేకసార్లు అక్షింతలు వేసినప్పటికీ గత ప్రభుత్వాలు పట్టించుకోలేదని, తమ ప్రభుత్వం చెరువుల పరిరక్షణకు చర్యలు తీసుకుంటుందని, అక్రమ నిర్మాణాలను తొలగిస్తుందని అన్నారు. రాష్ట్రంలో చాలా కాలంగా రేషన్ కార్డుల పంపిణీ జరగలేదని, ప్రజా ప్రభుత్వం అర్హులైన ప్రతి పేదవాడికి రేషన్ కార్డు అందించేందుకు అక్టోబర్ 2 నుంచి దరఖాస్తులు స్వీకరిస్తామని అన్నారు. సన్న వడ్లు పండించే రైతులకు 500 రూపాయల బోనస్ ప్రకటిస్తున్నామని అన్నారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ లు రాయల నాగేశ్వరరావు, మువ్వ విజయ్ బాబు, సాదు రమేష్ రెడ్డి, ప్రజా ప్రతినిధులు, అధికారులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.



# అర్హులైన పేదలందరికీ రేషన్,హెల్త్ కార్డులు ఇస్తాం







అనంతరం బొజ్జాయిగూడెంలో ఎమ్మెల్యే కోరం కనకయ్య అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఖమ్మం, మహబూబాబాద్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి జిల్లాలోని వివిధ శాఖలలో సాంక్షన్ అయి వివిధ దశలలో ఉన్న అభివృద్ధి పనులపై అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. ఈ మధ్య కురిసిన భారీ వర్షాల కారణంగా దెబ్బతిన్న రోడ్ల , సిసి రోడ్లు మరమ్మతులు పనులు ఎంతవరకు పూర్తి అయ్యాయని అధికారులను అడిగి తెలుసుకున్నారు. పనులు సాంక్షన్ అయి ఉంటే త్వరగా పూర్తి చేయాలని, ఏమైనా సాంక్షన్ కాని పనుల కోసం వెంటనే ప్రతిపాదనలు పంపించి త్వరతగతిన పనులు చేపట్టాలన్నారు. పట్టణాల్లో గ్రామాలలో విద్యుత్ సరఫరా ఆటంకం కలుగకుండా సరఫరా చేయాలని గ్రామాలలో వదులుగా ఉన్న కరెంటు తీగలను సరిచేయాలన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాల పనులు పూర్తి చేయాలని, ప్రతీ ఇంటికి మిషన్ భగీరథ మంచి నీరు అందజేయాలన్నారు. పాఠశాలల్లో విద్యార్థులకు అనుగుణంగా ఉపాధ్యాయుల కేటాయింపుకు విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం వైద్య, విద్యా వ్యవస్థలపై ప్రత్యేక దృష్టి సారించిందని, అందుకనుగుణంగా అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించ కుండా పనిచేయాలన్నారు. జిల్లాలో ఆక్రమణకు గురి అయిన ప్రభుత్వ స్థలాల విషయంలో ఎంత పెద్ద వారివైనా ఉపేక్షించకుండా పోలీసు వారి సహకారంతో ఒక్క గజం కూడా వదలకుండా రాబట్టేలా చర్యలు చేపట్టాలన్నారు. మహిళల ఆర్థిక చేయూతకు మహిళాశక్తి ద్వారా యూనిట్ల లబ్ధిదారుల ఎంపిక పూర్తిచేసి వారి ఆర్థిక అభ్యున్నతికి తోడ్పాటు నందించాలని సూచించారు. సీఎం రేవంత రెడ్డి న్యాయకత్వంలోని ఈ ప్రభుత్వం చిత్తశుద్ధితో పేద ప్రజలకు అండగా ఉండడంతో పాటు బడుగు బలహీన దళిత, గిరిజన, మైనారిటీలతో పాటు, ప్రత్యేకించి ఇది గిరిజన ప్రాంతం గిరిజనులకు పూర్తిగా అండగా ఆలోచనలకు తగినట్లుగా అధికారులు దృష్టి పెట్టాలని తెలిపారు. అక్టోబర్ 2 నుండి అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు, హెల్త్ కార్డులు ప్రభుత్వం జారీ చేయనుందని, అదేవిధంగా ఇందిరమ్మ ఇండ్ల లబ్ధి దారులను ఫైనల్ చేయబోతుందని చెప్పారు. ప్రభుత్వ ఆలోచనలకు అనుగుణంగా అర్హులైన ప్రతి ఒక్కరికి లబ్ధి చేకూరే విధంగా అధికారులు పనిచేయాలని ఆదేశించారు. ఈ నియోజకవర్గ స్థాయి సమీక్ష సమావేశంలో మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్,ఇల్లందు మున్సిపల్ చైర్మన్ డి వెంకటేశ్వర్లు, టీజీఐడీసీ చైర్మన్ మువ్వా విజయబాబు, మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, భద్రాద్రి కొత్తగూడెం కలెక్టర్ జితేష్ వి.పాటిల్, భద్రాచలం ఇటీడీఏ పిఓ బి.రాహుల్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్‌రాజ్, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మినారాయణ, సొసైటీ చైర్మన్లు మూల మధుకర్‌రెడ్డి, వడ్లమూడి దుర్గా ప్రసాద్, మెట్టెల కృష్ణ,మేకల మల్లిబాబు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మాజీ సర్పంచ్ భర్త అనుమానస్పద మృతి

మొదటి పేజీ తరువాయి

వెంకటేశ్వర్లు మృతి చెంది ఉండడంతో కుటుంబ సభ్యులు ఆందోళనకు దిగారు. వెంకటేశ్వర్లు గుత్తి కోయలే కొట్టి చంపారని ఆరోపిస్తూ గుత్తి కోయలు గ్రామస్తులు గొడవకు దిగారు. తల నుదుటి పై బలంగా కొట్టినట్టు ఉందని కుటుంబ సభ్యులు ఆరోపించారు. ఈ సంఘటనపై లక్ష్మీదేవి పల్లి పోలీస్ స్టేషన్లకు సమాచారం ఇచ్చారు. పోలీసులు అక్కడికి చేరుకొని విచారణ చేస్తున్నారు. మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించేందుకు తరలించాలని స్థానికులకు చెప్పారు. వెంకటేశ్వర్లు మృతికి కారణాలను అన్ని కోణాల్లో దర్యాప్తు చేయాలని కోరారు. మృతుడు వెంకటేశ్వర్లు కి భార్య రాధా తో పాటు ఇద్దరు కుమారులు ఉన్నారు.

## మంత్రి పొంగులేటి, జిల్లా కలెక్టర్‌ని కలిసిన ప్రేమ్ లాల్



**టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్)–** మండలం లోని ఏకలవ్య మోడల్ స్కూల్ లో టీజిటీ హిందీ టీచర్ గా పనిచేస్తుండగా, తన ప్లేస్‌లో వేరే టీచర్ ని నియమించి తనను అన్యాయంగా తొలగించారని ఇటీవల విలేకరుల సమావేశంలో ఆవేదన వ్యక్తం చేసిన బాధిత దివ్యాంగుడు వాంకుడోత్ ప్రేమ్ లాల్ సోమవారం తొలుత కలెక్టరేట్ కి వెళ్ళాడు. కలెక్టర్ మంత్రి కార్యక్రమం లో ఉండటంతో కలెక్టరేట్ లో సంబంధిత అధికారికి వినతి పత్రాన్ని అందచేసినట్లు ప్రేమ్ లాల్ తెలిపారు. ఆ తరువాత ఇల్లందు లో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ని కలిసి వినతి పత్రం అందచేసి తన గోడు చెప్పుకున్నారు. తనకు జీవనాధారమైన హిందీ టీచర్ ఉద్యోగం లేకపోవడం తో భార్య, ఇద్దరు పిల్ల పోషణ భారంగా మారిందని ఆవేదన వ్యక్తం చేసారు. ఉద్యోగం ఎవరు తొలగించారు అని పొంగులేటి బాధితుడిని అడగ్గా భద్రాచలం ఐటీడీఏ పీఓ అని చెప్పడం తో అక్కడే ఉన్న పీఓని పిలిచి ప్రేమ్ లాల్ సమస్యను పరిశీలించి పరిష్కరించాలని పొంగులేటి సూచించారు. అన్ని సర్టిఫికెట్ లు తీసుకుని భద్రాచలం రావాలని పీ ఓ ప్రేమ లాల్ కు తెలియజేసినట్లు తెలిపారు.

# ఆదివాసీల కమ్యూనిటీ హాలును కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి





## ఆదివాసి సంఘం డిమాండ్

**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్) –** తాసిల్దార్ కార్యాలయం పక్కనున్నటువంటి ఆదివాసీల కమ్యూనిటీ హాలును కబ్జా చేసిన వారిపై వెంటనే చట్టపరమైన చర్యలు తీసు కోవాలని ఆదివాసీల సంఘం నాయకుల ఆధ్వర్యంలో స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో, స్థానిక ఎస్సై సాయి కిషోర్ రెడ్డికి వినతి పత్రాలను అందజేశారు. అనంతరం ఆదివాసి సంఘం నాయకులు మాట్లాడుతూ సాయుధ పోరాట సమరయోధులు సోయం గంగులు, గోండు బొబ్బిలి కొమరం భీమ్ విగ్రహాల వద్ద ఉన్న ఆదివాసి కమ్యూనిటీ హాలును కబ్జాకు గురవటం పట్ల ఆదివాసి జేఏసీ ఆధ్వర్యంలో తాసిల్దార్ కార్యాలయం ఎదుట భారీ ధర్నాను నిర్వహించామని తెలిపారు. ఆదివాసిల హక్కులను కాల రాస్తే ఆదివాసీ సమాజం చూస్తూ ఊరుకోదని హెచ్చరించారు. ఆదివాసీలకు కేటాయించిన రాజకీయ నాయకుల స్వచ్ఛంద సంస్థల కన్ను పడిందని ఏదో విధంగా ఆ స్థలాన్ని కబ్జా చేయాలనే పన్నాంగం పన్నినట్లు ప్రతి ఒక్కరికి అర్థం అవుతుందన్నారు. ఈ దిశలోనే కబ్జా చేసిన వారిపై కఠిన కఠిన చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో ఆదివాసీ నాయకులు మహిళలు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వం లేబర్ కోడ్ లను రద్దు చేయాలి

## అఖిలపక్ష కార్మిక సంఘాలు డిమాండ్



**చంద్రుగొండ, సూర్య (మేజర్ న్యూస్)–** కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన లేబర్ కోడ్ లను ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని సిఐటియు మండల కార్యదర్శి రామడుగు వెంకటాచారి డిమాండ్ చేశారు. సోమవారం అఖిలపక్ష కార్మిక సంఘాల పిలుపులో భాగంగా చంద్రుగొండ లోని అఖిలపక్ష నాయకులు బ్లాక్ డే నిర్వహించారు. అనంతరం సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని రెవెన్యూ కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా వెంకటచారి మాట్లాడుతూ కేంద్రంలో మూడు పర్యాయాలుగా అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కరోనా కష్ట కాలంలో లేబర్ కోడ్‌లను ప్రవేశపెట్టి కార్మికులకు రక్షణ లేకుండా చేసారన్నారు. ఈ చట్టాలతో కార్మికులకు పని భారంతో పాటు, వారి హక్కులను కోల్పోయే ప్రమాదం ఏర్పడిందన్నారు. కావున కేంద్ర ప్రభుత్వం వెంటనే లేబర్ కోడ్‌లను తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల అధ్యక్షుడు విప్పర్ల పెద్ద వెంకటేశ్వర్లు, కార్మిక సంఘం మండల కార్యదర్శి వేణు, దాసరి సీతారాములు, ఐ.ఎన్.టి.యు.సి నాయకులు మూడ్ బాలాజీ నాయక్, ఫిల్డ్ అసిస్టెంట్ సంఘం అధ్యక్షుడు జి వెంకటేశ్వర్లు, పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో టిడిపి జెండా ఎగురవేస్తాం

**ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు సిద్ధంగా ఉండాలి**

**ప్రజా సమస్యలపై టిడిపి నాయకులు ప్రజా క్షేత్రంలో పోరాడాలి**

**టిడిపి నియోజకవర్గ నాయకులు కట్రం స్వామిదొర**



**చంద్రుగొండ, సూర్య (మేజర్ న్యూస్)–** రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో టిడిపి జెండా ఎగరవేస్తామని టిడిపి నియోజకవర్గ నాయకులు కట్రం స్వామిదొర అన్నారు. సోమవారం మండల పరిధిలోని రావికంపాడు గ్రామంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కట్రం స్వామి దొర పాల్గొని మాట్లాడుతూ రాబోయే సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పిటిసి, ఎన్నికల్లో టిడిపి పార్టీ తరపున పోటీలో నిల్చుకునే అభ్యర్థులు సిద్ధంగా ఉండాలన్నారు. అలాగే అభ్యర్థుల గెలుపు కోసం నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థాయిలో పర్యటించి పార్టీకి పూర్వ వైభవం వచ్చేలా ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. అలాగే ప్రజల తరపున ఉండి ప్రభుత్వ పథకాలు ప్రతి ఒక్కరికి అందేలా ప్రజా క్షేత్రంలో పోరాడాలన్నారు. టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు తెలంగాణ రాష్ట్రంపై ప్రత్యేక దృష్టి సారించారని రాబోయే రోజుల్లో కూడా తెలంగాణలో టిడిపి జెండా ఎగరడం ఖాయమని జోస్యం చెప్పారు. దీనికోసం నాయకులు, కార్యకర్తలు, శక్తి వంచన లేకుండా పనిచేయాలని సూచించారు. ఈ సందర్భంగా రావికంపాడు గ్రామశాఖ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామశాఖ అధ్యక్షుడిగా ఏ రామారావు, ఉపాధ్యక్షులుగా గోసుల వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శిగా రాచర్ల వెంకటేశ్వర్లు, సహాయక కార్యదర్శిగా తేజా సర్వాన్, కోశాధికారిగా ఆనంగి కోటయ్య, ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు వారాధి సత్యనారాయణ, మోహన్ రావు, కొదుమూరి సత్యనారాయణ, చాపలమడుగు వెంకటేశ్వర్లు, మహిళా నాయకురాలు బి విజయలక్ష్మి, సున్నం శోభన్, శేఖర్, బేతి సోమయ్య, దొడ్డపునేని కృష్ణయ్య, పోట్రూ వేణు, పద్దం వెంకటేశ్వరరావు, సత్యనారాయణ, కిలారు ప్రసాద్, పరమేశ్వరరావు, ఇమ్మడి కన్నయ్య, గోసుల సోమయ్య, మద్దిరాల పెద్ద పిచ్చయ్య, గోసుల నరసింహారావు, రామోజీ, తదితరులు పాల్గొన్నారు.

# సివిక్స్ సబ్జెక్టుకు ప్రత్యేక అధ్యాపకుని నియమించాలి

## మంత్రి పొంగిలేటికి పిడిఎస్యు వినతి పత్రం అందజేత



**ఇల్లందు టౌన్,సూర్య (మేజర్ న్యూస్)–** ఇల్లందు పట్టణ పర్యటనకు వచ్చిన రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ని ఇల్లందు మార్కెట్ యార్డ్ దగ్గర సోమవారం ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పిడిఎస్యు) అధ్వర్యంలో కలిసి స్థానిక జూనియర్ కళాశాలలో సివిక్స్ సబ్జెక్ట్ కు ప్రత్యేక అధ్యపకున్ని నియమించాలని వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పిడిఎస్యు జిల్లా కార్యదర్శి జె గణేష్ మంత్రి వివరిస్తూ ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో జిల్లా వ్యాప్తంగా 50 సంవత్సరములుగా ఒకే అధ్యాపకునితో రెండు సబ్జెక్టులు చెప్పిస్తున్నారని వాస్తవానికి హిస్టరీ, సివిక్స్ సబ్జెక్టులు రెండూ వేరు వేరుఅని హిస్టరీ అధ్యాపకునితో సివిక్స్ కూడా పాఠాలు చెప్పిస్తుండటంతో అటు అధ్యాపకుడికి , ఇటు విద్యార్థులకు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ఇల్లందు, టేకులపల్లి, పాల్వంచ, బూర్గంపాడు, దుమ్ముగూడెం, కొత్తగూడెం, ములకలపల్లి, గుండాల కళాశాలల్లో ఈ విధంగా జరుగుతుందని తెలిపారు. ఈ విషయాన్ని పరిశీలన చేసి సివిక్స్ సబ్జెక్టుకు అధ్యాపకున్ని నియమించగలరని మంత్రి పొంగులేటిని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకుడు వి వివేక్, బి సంతోష్, పవన్ తదితరులు పాల్గన్నారు.

# రాజీవ్ గృహకల్ప స్కీమును పునరుద్ధరించాలని మంత్రి పొంగులేటికి సుదర్శన్ కోరి జానీ వినతిపత్రం అందజేత



**ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్).** రాజీవ్ గృహకల్ప స్కీం కింద 2007 – 2008లో వంద మందిని సెలెక్ట్ చేసి ఒక్కొక్కరి వద్ద రూ 8,900 లు కట్టించుకొని కొంతమేర మూడంతస్తులు స్లాబులు వేసిన రాజీవ్ గృహకల్ప నిర్మాణం ఆగిపోయిందని ఈ స్కీమును పరిశీలించి లబ్ధిదారుకు న్యాయం చేయాలని కోరుతూ సోమవారం ఇల్లందుకు వచ్చిన మంత్రి పొంగులేటికి మాజీ కాంగ్రెస్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ పట్టణ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ సుదర్శన్ కోరి, మాజీ రాష్ట్ర పీసీసీ కమిటీ మెంబర్ జానీ మియా వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు పొంగులేటితో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ప్రారంభించిన ఈ స్కీమును పాలకులు నేటి వరకు పట్టించుకోలేదని మూడంతస్తుల వరకు నిర్మించిన రాజీవ్ గృహకల్ప సముదాయము 16,17 సంవత్సరములు గాఎండకు ఎండి వానకు తడుస్తుందని, ఆనాడు రాజీవ్ గృహకల్ప 30 మంది లబ్ధిదారులకు ఆంధ్ర బ్యాంకులో ఒక్కొక్కరికి 89,000 లు మంజూరు చేశారని దీంతో బ్యాంక్ అధికారులు ఇటీవల రెండు సంవత్సరాల క్రితం ఒక్కొక్క ఆంధ్ర బ్యాంకు లోన్ తీసుకున్న రాజీవ్ గృహకల్ప లబ్ధిదారుడికి రూ 2లక్షల 50వేలు కట్టాలని నోటీసులు లబ్ధిదారులకు వస్తున్నా యని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయమై జిల్లా కలెక్టర్లకు రాష్ట్ర మంత్రులకు ఎన్నిసార్లు విన్నవించిన వినతిపత్రం అందజేసిన చర్యలు తీసుకోలేదని వారు వాపోయారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో తమరు నాయకత్వంలో రాజీవ్ గృహకల్ప లబ్ధిదారులకు ఇళ్లను నిర్మించి ఇవ్వాలని లేదా ఆంధ్ర బ్యాంకు లోన్లను మాఫీ చేయాలని వారు మంత్రి పొంగులేటికి విన్నవించారు.

# చెన్నమ్మ మృతదేహానికి నివాళులర్పించిన తుళ్లూరు బ్రహ్మయ్య




**అశ్వాపురం, సూర్య (మేజర్ న్యూస్) –** మండలపరిధిలోని మొండికుంట గ్రామానికి చెందిన జెట్టి చెన్నమ్మ అనారోగ్యంతో సోమవారం మృతి చెందింది. ఆమె భౌతిక గాయానికి ఉమ్మడి ఖమ్మం జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్యపూలమాలవేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ కమటం నరేష్, కాసర బాధ రాములు, మామిడి శీను, దండి నగేష్ ,కాంగ్రెస్ పార్టీ నాయకులు , ఊస అనిల్ కుమార్ ,రాగం మల్లయ్య, సురకటివెంకటరమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కానిస్టేబుల్ బిక్షమయ్యను అభినందించిన కొత్తగూడెం డీఎస్పీ



**కొత్తగూడెం క్రైమ్,సూర్య (మేజర్ న్యూస్)–** ఇటీవల హైదరాబాదులో జరిగిన వినాయక చవితి నిమజ్జనం లో గుర్తు తెలియని వ్యక్తి పెద్ద కత్తితో ప్రజలను భయబంతులకు గురి చేయడంతో అతని వద్ద ఉన్న కత్తిని తీసుకొని అతడిని అదుపులో తీసుకున్న కానిస్టేబుల్ బిక్షమయ్య ను సోమవారం కొత్తగూడెం డీఎస్పీ అబ్దుల్ రెహమాన్, కొత్తగూడెం మూడవ పట్టణ సిఐ శివప్రసాద్ అభినందించారు. ఈ సందర్భంగా బిక్షమయ్యను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ కొత్తగూడెం మూడవ పట్టణ పోలీస్ స్టేషన్ లో బిక్షమయ్య కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్నారు. వినాయక చవితి నిమర్జన కార్యక్రమంలో భాగంగా హైదరాబాదు లో వినాయక చవితి నిమర్జన విధులు నిర్వహిస్తున్న క్రమంలో ఒక గుర్తు తెలియని వ్యక్తి పెద్ద కత్తితో ప్రజల మధ్యకు వచ్చి ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్న సమయంలో అక్కడే విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ బిక్షమయ్య అతడిని వెంబడించి అతడి వద్ద నుండి కత్తి తీసుకొని, అతడిని అదుపులోకి తీసుకోవడంతో పెద్ద ప్రమాదం తప్పిందన్నారు. శ్రద్ధతో తన విధి కర్తవ్యాన్ని నిర్వహించి పోలీస్ శాఖకు మంచి పేరు తీసుకురావడం చాలా సంతోషంగా ఉందన్నారు. భవిష్యత్తులో బిక్షమయ్య మంచి ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో 2 టౌన్ సిఐ రమేష్,ఎస్సై రామలింగారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## పాము కాటుతో వృద్ధుడి మృతి..




**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)**– మండల పరిధిలోని తొట్టిపంపు గ్రామానికి చెందిన కొమరం సోమయ్య( సుమారు 65) పాము కాటుకు గురై మృతి చెందాడు. గ్రామస్తులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. సోమయ్య ఆదివారం సాయంత్రం తన వరి పొలాన్ని పరిశీలిస్తున్న క్రమంలో పాము కాటు వేయడంతో ఇంటికి వచ్చి కుటుంబ సభ్యులకు తెలపగా హుటాహుటిన కుటుంబ సభ్యులు వైద్యశాలకు తరలిస్తున్న క్రమంలో మార్గమధ్యంలో మృతి చెందాడు. మృతుడికి భార్య, ఒక కుమారుడు, ముగ్గురు కుమార్తెలు, ఉన్నారు. సోమవారం సోమయ్య మృతదేహాన్ని ఎమ్మెల్యే జారే ఆదినారాయణ సందర్శించి ఘన నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యం కల్పించారు.

## ఏపీ ముఖ్యమంత్రి సహాయ నిధికి రూ.25 లక్షల విరాళం

### మునుముందు మరింత సహకారం అందిస్తా

### తాళ్ళూరి పంచాక్షరయ్య



**బూర్గంపాడు, సూర్య (మేజర్ న్యూస్)** – ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి సహాయనిధికి సోమవారం తాళ్ళూరి పంచాక్షరయ్య చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో రూ. 25 లక్షలు విరాళం అందజేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును ఆయన కార్యాలయంలో కలిసి రూ.25 లక్షలు చెక్కును అందించారు. ఇటీవల భారీ వర్షాల నేపథ్యంలో ముఖ్యమంత్రి సహాయ నిధికి విరాళం అందించినట్లు తాళ్ళూరి చారి టబుల్ ట్రస్టు అధ్యక్షుడు తాళ్ళూరి పంచాక్షర య్య తెలిపారు. మునుముందు మరింత సహకారం అందిస్తామని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో తాళ్ళూరి చారిటబుల్ ట్రస్టు డైరెక్టర్ వల్లూరుపల్లి వంశీకృష్ణ, బూర్గంపాడు సొసైటీ చైర్మన్ బిక్కసాని శ్రీనివాసరావు, తూము రామిరెడ్డి పాల్గొన్నారు. వరద బాధితుల కోసం సహాయం అందించిన ట్రస్ట్ బాధ్యులను ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు ఈ సందర్భంగా అభినందించారు.

## సైబర్ నేరాలపై అవగాహన ఉండాలి

### ఈ బయ్యారం సబ్ ఇన్స్పెక్టర్ రాజ్ కుమార్



**పినపాక, సూర్య (మేజర్ న్యూస్)** –ప్రతి ఒక్కరికీ సైబర్ నేరాలపై అప్రమత్తతతో పాటు అవగాహన కలిగి ఉండాలని ఈ బయ్యారం ఎస్ఐ రాజకుమార్ సూచించారు. సోమవారం ఆయన ఈ బయ్యారం పోలీస్ స్టేషన్లో మాట్లాడుతూ సైబర్ క్రైమ్, మత్తుపదార్థాల వినియోగం వలన కలిగే అనర్ధాలను వివరించారు. ముఖ్యంగా ఫేక్ లోన్ యాప్ ద్వారా, సామాజిక మాధ్యమాల్లో లింక్లను పంపి ఇన్వెస్ట్మెంట్ చేయాలని నమ్మించడం, ఆన్లైన్ జాబ్స్ ద్వారా, వర్క్ ఫ్రం హౌం అంటూ ఎక్కువ డబ్బులు సంపాదించొచ్చంటూ వివిధ రకాలుగా మోసగించడానికి ప్రయత్నిస్తున్నారన్నారు. కావున జాగ్రత్తగా ఉండి మీ చుట్టుపక్కల వారిని కూడా జాగ్రత్తపరచాలని సూచించారు. అత్యాశకు వెళ్లి మోసపోవద్దని సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని కోరారు. యువత మత్తుపదార్థాలకు బానిస కాకూడదని, వాటివల్ల జీవితం నాశనమవుతుందని తెలిపారు. కావున, విద్యార్థులు మాదక ద్రవ్యాలకు అలవాటు పడకుండా ఉండాలని, అలాగే మీ చుట్టుపక్కల తెలిసిన వ్యక్తులు గాని, స్నేహితులు గాని ఎవరైనా మత్తుపదర్థాలకు బానిసైనట్టు తెలిసినా, రవాణా, అమ్మకం, వినియోగం గురించి ఎటువంటి సమాచారం ఉన్న దగ్గరలో వున్న పోలీస్ స్టేషన్లో గానీ, 19725, 1005, 1930 కు సమాచారం అందించాలని కొరారు.

## ప్రభుత్వ వైద్యం పట్ల ప్రజలలో విశ్వాసం పెంచాలి

### త్వరలోనే బూర్గంపాడు ఆసుపత్రి నూతన భవనాల నిర్మాణానికి శ్రీకారం

### పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు



**బూర్గంపాడు, సూర్య (మేజర్ న్యూస్ )**– మండల కేంద్రమైన బూర్గంపాడులోని ప్రభుత్వ ఆసుపత్రి నూతన భవనాల నిర్మాణాలు త్వర లోనే శ్రీకారం చుట్టనున్నట్లు పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు తెలిపారు. సోమవారం మండల కేంద్రమైన బూర్గంపాడులోని ప్రభుత్వ ఆసుపత్రిని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఆక స్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని రికార్డు లను ఆయన పరిశీలించారు. ఆసుపత్రికి వచ్చే రోగుల వివరాలను వైద్యులను ఆయన అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ వైద్యం పట్ల ప్రజలకు విశ్వాసం కలిగేలా వైద్యులు వైద్య సిబ్బంది వై ద్య సేవలను అందించాలని ఎమ్మెల్యే పాయం అన్నారు. ఆసుపత్రి నిర్మాణానికి కావలసిన నిధులు ఏర్పాట్లు ప్రభుత్వంతో మాట్లాడి అన్ని ఏర్పాటు చేస్తానని ఆయన అన్నారు. డాక్టర్లు, వైద్య సిబ్బంది పోస్టులు ఖాళీగా ఉంటే వాటిని భర్తీ చేయడానికి కృషి చేస్తానని ఆయన పేర్కొ న్నారు.బూర్గంపాడు ఆసుపత్రి భవనాలు నూతనంగా నిర్మించేందుకు టెండర్ల ప్రక్రియ పూర్తికావచ్చిందని, త్వరలోనే వీటిని నిర్మాణాలు ప్రారంభ స్తామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్య క్రమంలో బూర్గంపాడు తహసిల్దార్ ముజాహిద్, ఎంపీడీవో జమలా రెడ్డి, అదనపు ఎస్సై నాగ బిక్షం, సొసైటీ మాజీ చైర్మన్ పోతిరెడ్డి వెంకటే శ్వరరెడ్డి, మాజీ ఎంపీపీ కైపు రోశి రెడ్డి,మాజీ ఉప సర్పంచ్ పోతిరెడ్డి వెంకటే శ్వర రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండ ల అధ్యక్షులు దుర్గెంపూడి కృష్ణారెడ్డి, కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షులు మందా నాగరాజు, బ్లాక్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్య క్షురాలు బర్ల నాగ మణి, పార్టీ జిల్లా నాయకులు మారం వెంకటే శ్వర రెడ్డి, భజన సతీష్, భజన ప్రసాద్ కుమార్, మాజీ సర్పంచ్ జక్కం బలరాం, పార్టీ నాయకు లు కైపు శ్రీనివాసరెడ్డి, దాసరి సాంబ, కేసుపాక మహేష్,అలవాల దుర్గా ప్రసాద్, చిప్పా రాజు తదితరులు పాల్గొన్నారు.

## అమ్మదయతో లోకం అంతా సుభిక్షం - రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్ కొత్వాల



**పాల్వంచ,సూర్య(మేజర్ న్యూస్)** – అమ్మలు కన్న అమ్మ పెద్దమ్మ దయతో లోకం అంతా సుభిక్షంగా ఉంటుందని డిసిఎంఎస్ చైర్మన్, రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. అక్టోబర్ 3 వ తేదీన ప్రారంభం కానున్న శ్రీదేవి నవరాత్రుల సందర్భంగా ఏర్పాటు చేయనున్న ఉత్సవాల మండప నిర్మాణపు పనులకు కొత్వాల కర్ర పూజ చేశారు. స్థానిక పాల్వంచ మున్సిపాలిటీ పరిధిలోని బొల్లోరి గూడెం రామాలయంసెంటర్ వద్ద భద్రకాళి యూత్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న శ్రీదేవి నవరాత్రుల ఉత్సవాల పనులను సోమవారం కొత్వాల కర్ర పూజ చేసి ప్రారంభించారు. పూజారి ఫణి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ అమ్మ దయ ఉంటే అంతా శుభమే జరుగుతుందన్నారు. నిత్యం అమ్మ వారిని కొలిస్తే ప్రాంతం అంతా సస్య శ్యామలమవుతుందని కొత్వాల అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న, నాయకులు వై. వెంకటేశ్వర్లు, ఉత్సవ నిర్వాహకులు పత్యం సురేష్, యస్వంత్, సత్తెనపల్లి శ్రీకాంత్, కంటే సాగర్, ముడిగే సాయి, సంఘ అశోక్, చిప్పా సత్యం, నల్లబోతు సాయి, ఇమ్మడి సాయి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు పట్టుదలతో చదివి ఉన్నత స్థాయికి ఎదగాలి..




### మండలంలో విస్తృతంగా పర్యటించిన ఎమ్మెల్యే..

### ఇంటింటికి తిరుగుతూ కళ్యాణ లక్ష్మి, సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ..

### అశ్వరావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ..

**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)**– విద్యార్థులు క్రమశిక్షణ పట్టుదలతో చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని ఎమ్మెల్యే జారే ఆదినారాయణ అన్నారు. మండలంలోని పలు గ్రామాలలో ఎమ్మెల్యే జారే ఆదినారాయణ సోమవారం విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మండల కేంద్రంలోని తెలంగాణ గిరిజన బాలికల గురుకులం కళాశాలను సందర్శించి, ఉపాధ్యాయులు బోధిస్తున్న విధానాన్ని స్వయంగా పరిశీలించారు. కళాశాలలో డిజిటల్ తరగతులు నిర్వహించేందుకు అవసరమైన ఫర్నిచర్ ను త్వరలోనే ఏర్పాటుకు కృషి చేస్తామని, ఉపాధ్యాయులు విధులు నిర్వహించే సమయంలో చరవాణిని వినియోగించడం వలన విద్యార్థులపై తీవర ప్రభావం పడుతుందని బోధన సమయంలో చరవాణి వినియోగించవద్దని ఆదేశించారు. అనంతరం తొట్టిపంపు గ్రామంలో పాము కటుకు గురై మృతి చెందిన కొమరం సోమయ్య మృతదేహాన్ని సందర్శించి ఘన నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం గ్రామంలో అనారోగ్యంతో ఇబ్బంది పడుతున్న కొమరం బోడమ్మ ను పరామర్శించి వైద్యానికి సంబంధించిన రికార్డును పరిశీలించి మెరుగైన వైద్యం ఉచితంగా చేపిస్తానని కుటుంబ సభ్యులకు భరోసా ఇచ్చారు. రాజాపురం గ్రామపంచాయతీ లోని రాముడి చెరువును పరిశీలించి ఆయకట్టు రైతులు అభ్యర్థన మేరకు సీతారామ ప్రాజెక్ట్ కాలవ పనులను ఐదు రోజుల్లో పూర్తిచేసి ఆయకట్టు రైతులకు నీరు అందేలా చేయాలని ఇరిగేషన్ అధికారులకు సూచించారు. మండల వ్యాప్తంగా 11 కళ్యాణ లక్ష్మి, 1 షాదీ ముబారక్, సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారుల ఇంటింటికి తిరుగుతూ స్వయంగా ఆయనే చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ దోమల జగదీశ్వర ప్రసాద్, ఎంపీఓ షేక్ షబనా, పంచాయతీ కార్యదర్శులు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వనమా గాంధీ, కాంగ్రెస్ నాయకులు పర్సా వెంకటేశ్వరావు, వేముల రమణ, కాటంరాజు, చింతం నరసింహ, నేరెళ్ల లాలయ్య, దుబ్బాకుల రాము, భీమిరెడ్డి వెంకటరామిరెడ్డి, కార్యకర్తలు, అభిమానులు, పాల్గొన్నారు.



# జమిలి ఎన్నికలు భారతదేశానికి నష్టం

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి(కారేపల్లి సెప్టెంబర్)కేంద్ర మంత్రివర్గం ఆమోదించిన జెమినీ ఎన్నికల విధానం దేశానికి నష్టమని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బొంతు రాంబాబు విమర్శించారు.సిపిఎం గ్రామ శాఖ మహాసభల్లో భాగంగా చీమలపాడు శాఖ మహాసభ అజ్మీర శోభన్ అధ్యక్షతన జరిగింది.ఈ సందర్భంగా బొంతు రాంబాబు మాట్లాడుతూ భారత రాజ్యాంగం ప్రకారం భారతదేశంలో వివిధ రకాల భిన్న మతాలు భిన్న జాతులు భిన్న భాషలు భిన్న సంస్కృతులు కలిగిన దేశంలో వివిధ రాష్ట్రాల సమాఖ్యగా భారత యూనియన్ ఏర్పడిందని ఆ విధంగానే భారత రాజ్యాంగం నిర్వహించిందని మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి భారత రాజ్యాంగానికి ప్రజాస్వామ్యానికి సార్వభౌమాధికారానికి ప్రమాదం ఏర్పడిందని బంతు రాంబాబు పేర్కొన్నారు. రాష్ట్రాల హక్కులను కాలరాయడానికి రాష్ట్రాలపై కేంద్రం పెత్తనం చేయడానికి దేశాన్ని అధ్యక్షతన పాలనలోకి తీసుకెళ్లడానికి బిజెపి ప్రభుత్వం ప్రయత్నిస్తుందని విమర్శించారు.దీనికి వ్యతిరేకంగా ప్రజలను సమీకరించి చైతన్య పరిచి ఉద్యమాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. భారత రాజ్యాంగం ప్రకారం కేంద్ర ప్రభుత్వం నడుచుకోవాలని రాజ్యాంగ రక్షణకై దేశ ఐక్యతకై ప్రజలు ఉద్యమించాలని బొంతు







రాంబాబు పిలుపునిచ్చారు.ఈ మహాసభలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరరావు మండల కార్యదర్శి కే నరేంద్ర మండల కార్యదర్శి వర్గ సభ్యుడు వజ్జ రామారావు మండల కమిటీ సభ్యులు యనమనగండ్ల రవి గిరిజన సంఘం మండల అధ్యక్షుడు అజ్మీర శోభన్ సీనియర్ నాయకులు మన్నెం బ్రహ్మయ్య,ఎరిపోతు భద్రయ్య మాజీ సర్పంచ్ కరపటి రాంబాయి పార్టీ సభ్యులు ఏరిపోతు నాగయ్య,గోకినపల్లి భారత లక్ష్మి,పాయం రాంబాయి,బానోతు కిషన్, వీరమ్మ పాల్గొన్నారు.

# కంటి వెలుగు ఏ.ఆర్ .బిల్లులను ఇప్పించాలి



**వైరా.సూర్యమేజర్ న్యూస్:ః**

గత ప్రభుత్వ హయాంలో నిర్వహించిన కంటి వెలుగు 2 కు సంబంధించిన ఏఆర్ బిల్లులను తక్షణమే అందించాలని పలువురు ఆప్టోమెట్రిస్టులు సోమవారం డిప్యూటీ కలెక్టర్ కు గ్రీవెన్స్ డే నందు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా అప్టో మెట్రిస్టులు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన కంటి వెలుగులో 12 మంది ఆప్టో మెట్రిస్టులు తమ ఏఆర్ మిషన్లను అద్దెకు ఇచ్చామని కానీ వాటి అద్దె బిల్లులు ఇంతవరకు చెల్లించకుండా తమకు అన్యాయం చేశారని అన్నారు. కంటి వెలుగు ఐదు నెలలు గాను ఒక్కొకరికి 1,25,000 డబ్బులు రావాల్సి ఉందని కానీ ఇంతవరకు తమకు చెల్లించలేదని అన్నారు రెండు సంవత్సరాలు గడుస్తున్నా ఇంత వరకు తమకు బిల్లులు అందలేదని ఆవేదన వ్యక్తం చేశారు.తక్షణమే అధికారులు స్పందించి తమకు బిల్లులు అందజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆప్టొమెట్రిస్టులు కొట్టి రవీందర్ , సాతునూరి నాగేశ్వరరావు ,సూతకాని శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# కామ్రేడ్ ఏచూరి స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలు నిర్మించాలి

## -సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు భూక్యా వీరభద్రం, బొంతు రాంబాబు

**వైరా.సూర్యమేజర్ న్యూస్:ః**

ఆదర్శ నేత కామ్రేడ్ ఏచూరి స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలు నిర్మించాలని, పోరాటాల ద్వారానే ప్రజా సమస్యలు పరిష్కారం అవుతాయని సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు భూక్యా వీరభద్రం, బొంతు రాంబాబు అన్నారు. సిపిఐ(ఎం) వైరా పట్టణ కమిటీ సభ్యులు, శాఖా కార్యదర్శుల సమావేశం స్థానిక బోడేపూడి వెంకటేశ్వరరావు భవనంలో పట్టణ కార్యదర్శివర్గ సభ్యురాలు మచ్చా మణి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా భూక్యా వీరభద్రం, బొంతు రాంబాబు మాట్లాడుతూ వైరా మున్సిపాలిటీలో పేరుకుపోయిన స్థానిక సమస్యల పరిష్కారానికి పోరాటాలు చేయాలని అన్నారు. మున్సిపాలిటీలో పారిశుద్ధ్యం పడకవేసి ందని, ఖాళీ స్థలాల్లో పిచ్చి మొక్కలు, మురుగు నీటి గుంటలు పెరిగాయని, డ్రైనేజీ కాలువల్లో ప్లాస్టిక్ కవర్లు, చెత్తా అడ్డుపడి మురికి నీరు రోడ్ల మీదికి, ఇండ్లలోకి వస్తుందని అన్నారు. సీజనల్ వ్యాదులు ప్రబలకుండా మున్సిపాలిటీ అదికారులు పారిశుధ్యం మెరుగు పరచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎం) వైరా పట్టణ కార్యదర్శి




సుంకర సుధాకర్, కార్యదర్శివర్గ సభ్యులు చింతనిప్పు చలపతిరావు, బొంతు సమత, కమిటీ సభ్యులు హరి వేంకటేశ్వరరావు, గుడిమెట్ల రజిత, కొంగర సుధాకర్, గుడిమెట్ల మోహన్ రావు, అనుమోలు రామా రావు, రాచబంటి బత్తిరన్న, గుమ్మా నరసింహారావు, పారుపల్లి శ్రీనాథ్ బాబు, సంక్రాంతి పురుషోత్తం, బెజవాడ వీరభద్రం, తోట కృష్ణవేణి, మాడపాటి రామారావు, పాపగంటి రాంబాబు, ఓర్పు సీతారాములు, వడ్లమూడి మధు తదితరులు పాల్గొన్నారు.

# చదువుతోనే బంగారు భవిష్యత్తు

## -విద్యార్థులకు నోటు పుస్తకాలు, కంపాక్స్ బాక్సుల వితరణ



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**

సత్తుపల్లికి చెందిన అనువంశిక ఆయుర్వేద వైద్యురాలు, సుధా హెర్బల్ చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ కొనకళ్ల సుధారాణి సోమవారం పెనుబల్లి మండలంలోని లింగగూడెం, వావిళ్లపాడు, యెడ్ల బంజర (గౌరారం) శ్రీనివాసపురం గ్రామాల పరిధిలోని మండల పరిషత్ పాఠశాలల్లో 50 మంది విద్యార్థులకు నోటు పుస్తకాలు, కంపాక్స్ బాక్స్ లు వితరణగా అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదువుకోవాలని సూచించారు. తల్లిదండ్రులకు, సొంత గ్రామానికి, చదువుకున్న పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు. ఎట్టి పరిస్థితుల్లో చదువును మధ్యలో మానేయొద్దని సూచించారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో చదువుకు తప్ప దేనికీవిలువ లేదని.. చదువుకుంటేనే బంగారు భవిష్యత్తు ఉంటుందని ఆమె వివరించారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# పరామర్శ

**కల్లూరు సూర్య మేజర్ న్యూస్**



**సెప్టెంబర్ 23** : మండల పరిది తాళ్ళూరు వెంకటాపురానికి చెందిన బొర్రా సత్యన్నారాయణ ఇటీవల గుండె పోటు తో మృతి చెందిన విషయం పాఠకులకు విదితమే అందులో బాగంగా విషయం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ సోమవారం తాళ్ళూరు గ్రామానికి వచ్చి సత్యన్నారాయణ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం వారి కుటుంబ సభ్యులకు సానభూతి ని తెలియజేసి వారి కుటుంబ సభ్యులతో అన్ని విషయాలు క్షుణ్ణంగా అడిగి తెలుసుకున్నారు. వారికి మనో ధైర్యాన్ని కలుగజేశారు ఈ కార్యక్రమంలో ఏఎంసి మహిళా వైస్ చైర్మన్ భాగం నీరజాదేవి ప్రభాకర్ చౌదరి గ్రామ సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తోటకూర శేషగిరిరావు జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు పసుమర్తి చందర్రావు వివిధ మండలాల నుండి కాంగ్రెస్ పార్టీ నాయకులు, మండల పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# జన్మదిన వేడుకల్లో పాల్గొన్న డాక్టర్ మట్టా



**కల్లూరు సూర్య మేజర్ న్యూస్**

**సెప్టెంబర్ 23 :** మండల పరిది తాళ్ళూరు వెంకటాపురం గ్రామానికి చెం దిన రామిశెట్టి రాము సరిత దంపతులకు జన్మించిన చిరం జీవి రామిశెట్టి బానుఉషశ్రీ జన్మదిన వేడుకలను తాళ్ళూరు వెంకటాపురం గ్రామం వారి నివాస గృహంలో అం ˘రంగా వైభవంగా జరుపుకున్నారు. బానుఉషశ్రీ జన్మదిన వేడుకలకు ముఖ్య అతిదులుగా తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ కల్లూరు ఏ యం సీ మహిళా చైర్మన్ భాగం నీరజ దేవి ప్రభాకర చౌదరి వారు హాజరై బారీ కేక్ ను కట్ చేసి అనంతరం చిన్నారికి వారి చేతులతో స్విట్ తినిపించారు. అందులో భాగంగా చిన్నారికి ప్రత్యేకంగా మట్టా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. చిన్నారికి ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపిన వారిలో గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తోటకూర శేషగిరిరావు జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు పసుమర్తి చంద్రరావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అంబేద్కర్ యూత్ ఆర్థిక చేయూత

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్...**



పెద్ద దిక్కు కోల్పోయిన కుటుంబానికి కొందరు యువకులు చేయూతన అంది ంచారు. పెనుబల్లి మండలం కుప్పెన కుంట్ల అంబేత్కర్ నగర్ కి చెందిన గుడా వెంకటేశ్వర రావు 2రోజుల క్రితం అనారోగ్యంతో మరణించగా నిరుపేద వెంకటేశ్వరరావు కుటుంబానికి గ్రామానికి చెందిన అంబేత్కర్ యూత్ ఆధ్వర్యంలో యూత్ సభ్యులు విరాళాలు సేకరించి 11000వేల రూపాయలు సోమవారం అందజేశారు. ఈ కార్యక్రమం లో యూత్ సభ్యులు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు కూడా ఒకరికి ఒకరు సహాయం చేసు కోవాలని తెలియజేస్తూ ప్రార్థించే పెదవులు కన్నా సహయం చేసే చేతులు మిన్న అన్న సూక్తి కి నిదర్శనంగా నిలవాలని అన్నారు. ఈ కుప్పెనకుంట్ల అంబేత్కర్ నగర్ యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## వరద బాధితులకు ఆర్థికసాయం



**కల్లూరు సూర్య న్యూస్(సెప్టెంబర్23):**
ఖమ్మం జిల్లాలో ఇటీ వల కురిసిన భారీ వర్షాల నేపథ్యంలో పా లేరు నియోజకవర్గం లో ఎన్నో కుటు ంబాలు ఆర్థికంగా నష్టపోయిన నేపథ్యంలో తమ వంతు సహాయంగా తెలంగాణ రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి కి కల్లూరు మండల కాంగ్రెస్ నాయకులు లక్కినేని రమేష్ 25 వేల రూపాయల చెక్కుని సోమవారం అందించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి లక్కినేని రమేష్ ని అభినందించారు. వరదల్లో నష్టపోయిన వారికి ఆర్థిక చేయూత నందించేందుకు ముందుకు రావడం గొప్ప విషయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కీసర శ్రీనివాస్ రెడ్డి, కాటేపల్లి కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## షాధిఖానాన్ని పరిశీలించిన డాక్టర్ మట్టా



**కల్లూరు సూర్య న్యూస్(సెప్టెంబర్23):**
గత ప్రభుత్వం లో కల్లూరు పట్టణంలో ప్రారంభమైన షాదీ కాన నిర్మాణం అసంపూర్తిగా మిలిగిలిపోగా స్థానిక నాయకులు రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ దృష్టికి తీసుకువెళ్లగా సోమవారం కల్లూరు పర్యటనలో భాగంగా అసంపూర్తిగా మిగిలిపోయిన షాదికానాన్ని పరిశీలించి వెంటనే షాదీకాన మిగిలిన పనులు పూర్తి చెయ్యాలని కాంట్రాక్టర్ కు, అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమం లో కల్లూరు ఏ ఎమ్ సి చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి, సీనియర్ నాయకులు పసుమర్తి చంద్రరావు,అన్నం రాజు ,తురాబలి యాకుబ్, ఆళ్ళకుంట నరసింహారావు,చిత్తులూరి నగేష్, ఉస్మాన్,తురాబలి,కల్లూరు పట్టణ, మండలం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ముస్లిం నాయకులు తరితరులు పాల్గొన్నారు.

## ఓపెన్ స్కూల్ అడ్మిషన్లకు ఆఖరి తేదీ సెప్టెంబర్ 30



**కల్లూరు సూర్య న్యూస్( సెప్టెంబర్ 23)**
తెలంగాణ సార్వత్రిక విద్యాపీఠం ద్వారా 2024- 25 విద్యా సంవత్సరం గాను అడ్మిషన్లు అపరాధ రుసుముతో ఈ నెల (సెప్టెంబర్) ఆఖరి వరకు ఉందని విజ్ఞాన్ విద్యానికేతన్ ప్రిన్సిపాల్షేక్ ఇస్మాయిల్ ఒక ప్రకటనలో తెలిపారు. చదువు మధ్యలో ఆపేసిన వారు, రెగ్యులర్గా పాఠశాలకు వెళ్లలేనివారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

ఇంటర్ రెగ్యులర్గా వెళ్లలేని వారు, ఒకే సంవత్సరంలో పూర్తి చేసే అవకాశం సార్వత్రిక విద్యాపీఠం అవకాశం కల్పిస్తుందని తెలిపారు. పూర్తి వివరాలకు విజ్ఞాన్ విద్యానికేతన్ కల్లూరు నందు సంప్రదించాలన ఫోన్ నెంబర్ 9985835115,7093554882 పదో తరగతి ఐదు సబ్జెక్టులు, ఇంటర్మీడియట్ను ఒకే సంవత్సరంలో ఇంటర్ పూర్తి చేసే అవకాశం కలదని అన్నారు.

## నా ఖమ్మం కోసం నేను కార్యక్రమానికి వచ్చిన విరాళాలను జవాబుదారీతనంతో వినియోగిస్తాం

**- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ....**

**-నా ఖమ్మం కోసం నేను కార్యక్రమం క్రింద 2.75 క్వింటాళ్ల బియ్యం, పప్పు, 20 వేల రూపాయలు నగదు విరాళం అందజేత....**

**-గ్లోబల్ హై స్కూల్ విద్యార్థులు , ఉపాధ్యాయులను అభినందించిన అదనపు కలెక్టర్**





**చింతకాని సూర్య మేజర్ న్యూస్:-**
నా ఖమ్మం కోసం నేను కార్య క్రమానికి వచ్చిన విరాళాలను జవాబుదారీతనంతో వినియోగిస్తామ ని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ అన్నారు. సోమవారం నా ఖమ్మం కోసం నేను అనే నినా దంతో వరద బాధితుల సహాయార్థం నాగులవంచకు చెందిన శ్రీ గ్లోబల్ హైస్కూల్ విద్యార్థినీ, విద్యార్థులు, కళాశాల చైర్మన్, డైరెక్టర్, ఉపాధ్యాయులతో కలిసి సేకరించిన 2.75 క్వింటాళ్ల బియ్యం, పప్పు, వంట నూనె, ఇతర సామాగ్రి, 20 వేల రూపాయల నగదును జిల్లా కలెక్టరేట్ లో అదనపు కలెక్టర్ కు అందజేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ మాట్లాడుతూ ఖమ్మంలో వచ్చిన వరదల నేపథ్యంలో బాధితులకు సహాయం చేసేందుకు ఖమ్మం ప్రజలు ముందుకు వచ్చేలా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఆలోచన మేరకు నా ఖమ్మం కోసం నేను అనే వినూత్న కార్యక్రమాన్ని తీసుకోవడం జరిగిందని అన్నారు. వరద బాధితుల సహాయార్థం నాగులవంచ గ్లోబల్ హైస్కూల్ విద్యార్థినీ, విద్యార్థులు ముందుకు రావడం చాలా ప్రశంసనీయమని, వారికి ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. నా ఖమ్మం కోసం నేను అని చేపట్టిన కార్యక్రమానికి మంచి స్పందన లభించిందని, పౌరుల నుంచి ఇప్పటి వరకు 14 లక్షల రూపాయలు, కొన్ని టన్నుల ఆహారపు సామాగ్రి విరాళం క్రింద వచ్చాయని అన్నారు. నా ఖమ్మం కోసం నేను కార్యక్రమం క్రింద వచ్చిన విరాళాలను వరద బాధితుల విద్య,వైద్యం కోసం వినియోగించడం జరుగుతుందని తెలిపారు. విరాళం క్రింద వచ్చిన ప్రతి రూపాయిని ఎలా వినియోగిస్తున్నామో జవాబుదారీతనంతో తెలియజేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ సిఇఓ దీక్ష రైనా, డిఆర్డీవో సన్యాసయ్య, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మన ఖమ్మం కోసం మేము సైతం

**-వరద బాధితులకు చేయూతగా బియ్యం, నగదు సేకరణ**

**-లక్ష్య టాలెంట్ స్కూల్ - అరుణోదయ మెరిట్ స్కూల్ విద్యార్థులు**



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్...**
ఇటీవల కురిసిన భారీ వర్షాలకు వరదలు పోటెత్తి ఖమ్మం నగర ప్రజలను అతలాకుతలం చేశాయి. ఖమ్మంలోని ముంపు ప్రాంతాల ప్రజలు వరదలతో సర్వస్వం కోల్పోయన వరద బాధితులకు మీ కోసం మేము సైతం అంటూ లక్ష్యా టాలెంట్ స్కూల్, అరుణోదయ మెరిట్ స్కూల్ యాజమాన్యం, అధ్యాపక బృందం, విద్యార్థినీ విద్యార్థులు తమకు తోచిన సహాయాన్ని అందజేశారు. ఖమ్మం వరద బాధితులకు అండగా ఉండాలని మన ఖమ్మం నినాదంతో సత్తుపల్లి శాసనసభ్యులు ఎమ్మెల్యే మట్టా రాగమయి, రాష్ట్ర కాంగ్రెస్ నేత మట్ట దయానంద్ పిలుపుతో లక్ష్యా ప్రిన్సిపల్ పాలగాని ఈశ్వర్, అరుణోదయ స్కూల్ యాజమాన్యం, విద్యార్థులు, అధ్యాపకులు, సిబ్బంది సేకరించిన బియ్యం, నగదుని సోమవారం మట్ట దయానంద్ కి అప్పగించారు.

**లక్ష్యా టాలెంట్ స్కూల్**

లక్ష్యా టాలెంట్ స్కూల్ నుండి స్కూల్ అధ్యాపకులు యాజమాన్యం విద్యార్థినీ విద్యార్థులు మూడు క్వింటాళ్ల బియ్యం, 30 వేల రూపాయల నగదు ని అందజేశారు. అలాగే అరుణోదయ మెరిట్ స్కూల్ విద్యార్థులు సేకరించిన 8 క్వింటాళ్ల బియ్యం, 5000 రూపాయలు నగదు ని ఆయనకు అందజేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నేత మట్ట దయానంద్ మాట్లాడుతూ చిన్న వయసులోని చిన్నారులు సేవా గుణం కలిగి ఉండడం సంతోష కరమని అన్నారు. విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత స్థానాలకు ఎదగాలని చదువుతో పాటు ఆటలు కూడా ముఖ్యమని తెలిపారు. విద్యార్థి దశలో చదువుతోపాటు క్రమశిక్షణ, సేవ గుణాలను విద్యార్థులకు అలవరిస్తున్న అధ్యాపకులకు స్కూల్ యాజమాన్యాన్ని అభినందించారు. విద్యార్థులు చదువులో రాణించే ఉన్నతంగా ఎదిగి గురువులకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు సోమరాజు సీతారామారావు, మండల నాయకులు చీకటి రామారావు, ఏఎంసీ చైర్మన్ నీరజ, చీకటి చిన్న నరసింహారావు, మాలోతు రాధాకృష్ణ, బొర్రా కోటేశ్వరరావు, పొట్లపల్లి వెంకటేశ్వరరావు,మిట్టపల్లి కిరణ్ కుమార్,వసుమర్తి విశ్వనాథ్, దొంతు మాధవరావు, లక్ష టాలెంట్ స్కూల్ ప్రిన్సిపల్ పాలగాని ఈశ్వర్, అరుణోదయ స్కూల్ డైరెక్టర్ శంకర్, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

## జయరాజు మరణానికి కారణమైన శంకరయ్యపై చర్యలు తీసుకోవాలని డిమాండ్



**కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)..**
చింతపల్లి. జయరాజు మరణానికి కారణమైన అడపా. శంకరయ్య పై చర్యలు తీసుకోవాలని మాల మహానాడు గౌరవ సలహాదారులు గుంతేటి. వీరభద్రం,లింగాల. రవికుమార్ ప్రభుత్వాన్న డిమాండ్ చేశారు. మండలంలోని రామచంద్రపురం గ్రామానికి చెందిన చింతపల్లి. జయ రాజు ఎన్నో ఎడ్లుగా నివాసం ఉంటున్న కుటుంబ సభ్యుల ఇల్లు,ఇంటి స్థలాన్ని గ్రామానికి చెందిన అడపా. శంకరయ్య తనదంటూ జయరాజు కుటుంబాఅన్ని ఇబ్బందులు పెడుతున్న విషయాన్నితెలుసుకున్న మాల మహానాడు జిల్లా కార్యదర్శి గుమ్మిడి. కనకరాజు నేతృత్వంలో సోమవారం గ్రామానికి చేరుకొని అట్టి స్థలాన్ని పరిశీలించారు. కుటుంబ సభ్యులతో జయరాజు మృతికి గల కారణం తెలుసుకొని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ శంకరయ్యపై ఎస్సి అట్రాసిటీ కేసు నమోదు చేసి చట్టరీత్య చర్యలు తీసుకోవాలని కోరారు. ఎర్ర. గంగాధర్,ా ఎరుమలపల్లి. భాస్కర్, జమ్మి. వీరబాబు పాల్గొన్నారు.

## ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి

**-స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ**
**-సీజనల్ వ్యాధుల దృష్ట్యా అప్రమత్తంగా ఉండాలి.. అదనపు కలెక్టర్**
**-జిల్లా ప్రధాన ఆసుపత్రి తనిఖీ చేసిన స్థానిక సంస్థల అదనపు కలెక్టర్**





**ఖమ్మం, (సూర్య బ్యూరో):** ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ అన్నారు.సోమవారం అదనపు కలెక్టర్, జిల్లా ప్రధాన ఆసుపత్రి ఆకస్మికంగా తనిఖీ చేశారు. విధుల్లో ఉన్న సిబ్బంది హాజరు రిజిస్టర్ ను పరిశీలించిన అదనపు కలెక్టర్, విధులకు వైద్యులు, సిబ్బంది సకాలంలో హాజరు కావాలని, ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందించాలని సూచించారు. ఓ.పి., ఫార్మసీ, తల్లి పాల కేంద్రం, వార్డులు పరిశీలించారు. రోగులతో మాట్లాడి, అందిస్తున్న సేవల గురించి అడిగి తెలుసుకున్నారు.ఈ తనిఖీ సందర్భంగా ఆసుపత్రి సూపరింటెండెంట్ కిరణ్ కుమార్, వైద్యాధికారులు, సిబ్బంది, తదితరులు ఉన్నారు.

## త్రాగునీటి ఇబ్బందులు రానివ్వొద్దు

**-రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల**



**ఖమ్మం, (సూర్య బ్యూరో):** ఖమ్మం నగరంలో త్రాగునీటి ఎద్దడి తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. సోమవారం నగరపాలక సంస్థ కార్యాలయంలోని కమీషనర్ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అభిషేక్ అగస్త్యలతో సోమవారం సమావేశమయ్యారు. నీటి ఎద్దడి సమస్య పరిష్కారం, తదితర సమస్యలపై పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, మున్నేరు వరదల వల్ల మరమ్మత్తుకు గురైన మోటార్ల వల్ల నగరంలోని తాగునీటి సరఫరాలో ఇబ్బందులు ఉన్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ రాత్రిలోగా సమస్యను పరిష్కరించి, నీటి సమస్య రానివ్వకుండ చూడాలని అధికారులను ఆదేశించారు.

# ప్రజా సమస్యలను వెంటనే పరిష్కరించాలి

**- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**
**-ప్రజావాణిలో భాగంగా కలెక్టరేట్ లో ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించిన జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్**





**ఖమ్మం, (సూర్య బ్యూరో):** ప్రజా సమస్యలను పెండింగ్‌లో ఉంచకుండా వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అధికారులను ఆదేశి ంచారు.సోమవారం జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, జిల్లా రెవెన్యూ అధికారిణి ఎం. రాజేశ్వరి లు కలెక్టరేట్ లో ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు. జిల్లా మత్సకారుల సహకార సంఘం సభ్యులు, జిల్లా కలెక్టర్ ను కలిసి ఇటీవల వచ్చిన భారీ వర్షాలకు జిల్లా వ్యాప్తంగా మత్స్యకారులు అన్ని సంఘాల పరిధిలోని జల వనరులలో లక్షలాది రూపాయల విలువైన చేప పిల్లలను వదలగా, అంతా కొట్టుకుపోవడం వల్ల కోట్లాది రూపాయల విలువైన సంపదను కోల్పోయామని, ఆదుకోవాలని విజ్ఞప్తి చేస్తూ దరఖాస్తు అందజేయగా, జరిగిన నష్ట వివరాలను ప్రభుత్వానికి పంపి నష్ట పరిహారం అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.చింతకాని మండలం ప్రొద్దుటూరు ఎస్సీ కాలనీకి చెందిన తూడెం మరియమ్మ అనే రైతు తమ కుటుంబానికి ఉన్న 1,42,669 రూపాయల పంట రుణాలను రుణమాఫీ పథకం క్రింద మాఫీ చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, వ్యవసాయ శాఖ అధికారికి రాస్తూ పరిశీలించి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.వైరా మండల కేంద్రానికి చెందిన వి. డేవిడ్ బీసీ సంక్షేమ గురుకులంలో 5వ తరగతి ప్రవేశం కొరకు పరీక్ష రాయగా అశ్వరావుపేట లో సీటు వచ్చిందని, అమ్మా, నాన్న ఆరోగ్యం బాగా లేనందున అంత దూరం వెళ్ళలేక పోతున్నానని, దగ్గర్లోని బీసీ సంక్షేమ గురుకులాల్లో సీటు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేయగా, జిల్లా బీసీ అభివృద్ధి అధికారికి రాస్తూ తగు చర్యలు తీసుకోవాలని సూచించారు.సత్తుపల్లి మండలం రేజర్ల గ్రామంలో ఓల్డ్ ఎన్టీఆర్ కెనాల్ కొరకు సేకరించిన 34.5 కుంటల భూమిని జేవిఆర్ ఓసి ప్రాజెక్టు 2 వారు తీసుకున్నందున భూమికి జారీ చేసిన అవార్డు ప్రకారం నష్టపరిహారం ఇప్పించాలని కోరుతూ నిర్వాసితులు దరఖాస్తు చేసుకోగా, భూ సేకరణ అధికారికి రాస్తూ తనిఖీ చేసి ప్రతిపాదనలు సమర్పించాలని ఆదేశించారు. పెద్దగోపతి గ్రామానికి చెందిన జి. కుమారి తనకు వితంతు పెన్షన్ మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారికి పరిశీలించి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ పరిపాలన అధికారిణి అరుణ, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణ చక్రవర్తి ది ముమ్మాటికి హత్యే..?

**- న్యాయం కోసం ఎంతటి పోరాటానికైనా సిద్ధం**
**- తాము చెప్పినట్టే పిర్యాదు రాయాలంటూ ఒత్తిడి**
**- విలేకరుల సమావేశంలో మృతిని బంధువుల ఆవేదన**



**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):** మా కుమారుడు కళ్యాణ చక్రవర్తి ది ఆత్మహత్య కాదు ముమ్మాటికి హత్యేనని మృతిని తండ్రి మల్లినేని ప్రసాద్, బాబాయిలు మల్లినేని భాస్కర్, వెంకటేశ్వర్లు, మామయ్య వెంకటనారాయణ ఆరోపించారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ... మల్లినేని కళ్యాణ్ చక్రవర్తి (29) గతంలో ఖమ్మంలో ఉద్యోగం చేశాడని,ఆ సమయంలో తన స్నేహితులకు అప్పుగా డబ్బులు ఇచ్చాడన్నారు. ఈనెల 15న ఇందిరానగర్ లో గతంలో తాను కిరాయి కున్న రూమ్ దగ్గరకు డబ్బుల వసూళ్లకు వెళ్లి అడిగినప్పుడు ఇద్దరు బుల్లెట్ పై వచ్చి బెదిరించారని కొందరు స్థానికులు చెప్పారని ఆరోపించారు. ఖమ్మం వచ్చిన కళ్యాణ్ చక్రవర్తి సాయంత్రం 4:15 గంటలకు కనస్ట్రక్షన్ జరుగుతున్న బిల్డింగ్ మీద నుండి పడి చనిపోతే రాత్రి 7:45 కి పోలీసులు సమాచారం ఇచ్చారని ఆవేదన వ్యక్తం చేశారు. మృతదేహాన్ని అన్నం శ్రీనివాసరావు ద్వారా మార్చురుకి తరలించారన్నారు. కానీ మృతుని తల వెంట్రుకలు గోడపై అతికి ఉన్నాయని, రెండు కాళ్లు, చేయి విరిగి పోయి ఉన్నప్పటికీ ఆత్మహత్యగా సృష్టిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కళ్యాణ్ చక్రవర్తి ఆత్మహత్య చేసుకునే అంత పిరికివాడు కాదని అప్పు తీసుకున్న వారి నుండి డబ్బులు వసూలు చేయడానికే ఖమ్మం వచ్చాడని అన్నారు. ఖమ్మం టూ టౌన్ లో ఆత్మహత్య కాదు ఇది హత్య అని ఫిర్యాదు చేయటానికి వెళితే అక్కడ అధికారులు నేను చెప్పినట్టుగా ఫిర్యాదు రాసిస్తేనే తీసుకుంటామని చెప్పి ఫిర్యాదు తీసుకున్నారని ఆరోపించారు. ఇప్పటి వరకు ఎటువంటి విచారణ చేపట్టలేదని, మృతుని ఫోన్ కాల్ ఆధారంగా విచారం జరపితే వాస్తవాలు వెలుగులోకి వస్తాయన్నారు. తాము ఎంతటి న్యాయ పోరాటానికైనా సిద్ధమని, జిల్లా అధికారులు పూర్తిస్థాయిలో విచారణ జరిపి తమకు న్యాయం చేయాలని వేడుకున్నారు.

**VIJAYA ENGINEERING COLLEGE**
(Approved by AICTE, New Delhi, Affiliated to JNTUH, Hyd.)
Wyra Road, Thanikella, KHAMMAM. Cell : 9951962799, 9951262799
www.vjeckmm.edu.in vec.vijaya@gmail.com

**Admission Notification for Category-B Seats of MBA**

Applications are invited for admission into First year MBA Management /B-Category seats for the academic year 2024-25 as per the following details

| Course | Intake | B-Category Seats |
|---|---|---|
| MBA | 60 | 18 |

Applications can be downloaded from the college website www.vjeckmm.edu.in or can be obtained from college office. The last date for submission of filled in applications along with relevant certificates is 03-10-2024.

Note : Seats will be filled as per the guidelines of TGCHE & Government of Telangana

For details contact : 9032931785.

P.USHAKIRAN KUMAR
M.Tech (IIT)
Secretary

## ఆగి ఉన్న లారీని ఢీ కొట్టినవ్యాన్ :-డ్రైవర్ మృతి





**వైరా.సూర్యమేజర్ న్యూస్::-** వైరా మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ సమీపంలో ఆగి ఉన్న లారీని ఢీ కోళ్ల వ్యాను ఢీకొట్టడంతో తమ్మిశెట్టి గోపి (20) మృతి చెందాడు ప్రమాదం లో మరో వ్యక్తికి తీవ్ర గాయాలు. అయ్యాయి తల్లాడ నుండి కోళ్లను ఖమ్మంలో దిగుమతి చేసి తెల్లవారుజామున నాలుగు గంటల సమయంలో తల్లాడవైపు వెళుతుండగా వైరా పోలీస్ స్టేషన్ ఎదురుగా రోడ్డు పక్కన నిలిపిన లారీని అతివేగంగా వచ్చిన కోళ్ల వ్యాను ఢీకొనడంతో వ్యాను ముందుగా నుజ్జు నుజ్జు కావడంతో క్లీనర్ గోపి వ్యాను లోపల ఇరుక్కుపోవడంతో అతి కష్టం మీద స్థానికులు పోలీసులు బయటకి తీశారు. అప్పటికే వ్యాన్ క్లీనర్ గోపి తీవ్ర గాయాలకు గురై అక్కడికక్కడే మృతి చెందాడు. వ్యాను డ్రైవర్ కు తీవ్ర గాయాలు కావడంతో ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.ప్రమాదం లో మృతి చెంది గాయపడ్డ వ్యక్తులను తల్లాడ కి చెందిన వ్యక్తులుగా గుర్తించారు సంఘటన స్థలానికి చేరుకున్న ఎస్సై వంశీకృష్ణ భాగ్యరాజు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# అదుపుతప్పి పల్టీ కొట్టిన కారు తప్పిన పెను ప్రమాదం



కామేపల్లి సూర్య మేజర్ న్యూస్

కారు అదుపు త ప్పి కల్వర్టు ను ఢీకొని పల్టీ కొట్టింది ఈ సంఘటన మండలం లోని తాళ్ళ గూడెం గ్రామ సమీపంలోని ఖమ్మం బిఇల్లెందు ప్రధాన రహదారిపై సోమవారం చోటు చేసుకుంది. స్థానికుల సమాచారం మేరకు టేకులపల్లి మండలంలోని కోయగూడెం ఓసి లో పనిచేస్తున్న టి వెంకటేశ్వర్లు ఆయన భార్య ఎస్తేరు రాణి కారులో ఖమ్మం నుండి టేకులపల్లి వైపు వస్తుండగా ప్రధాన రహదారిపై ఉన్న కల్వర్టు ను ఢీ కొట్టింది. ఢీకొట్టినప్పుడు పక్కనే ఉన్న కాల్వలో కారు పడితే పెను ప్రమాదం జరిగి ఉండేది.సంఘటన స్థలాన్ని ఎస్సై సాయికుమార్ సందర్శించి వివరాలు సేకరించారు.బ్లూకోర్టు కానిస్టేబుల్ అంజి ట్రాఫిక్ ను నియంత్రించారు.

# ప్రభుత్వాలపై రాజీలేని పోరాటాలు చేసిన ఘనత కమ్యూనిస్టులదే

**– సిపిఎం జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు**



కామేపల్లి సూర్య మేజర్ న్యూస్

పి0జరమడుగు గ్రామ శాఖ మహాసభ పింజర మడుగు గ్రామంలో కాటినేని కృష్ణమూర్తి అధ్యక్షులు జరిగిన శాఖ మహాసభలో సిపిఎం జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరావు మాట్లాడుతూ దేశంలో బిజెపి మతోన్మాదాన్ని రెచ్చగొడుతూ రాజకీయాలను భ్రష్టు పట్టిస్తున్నారు రాష్ట్ర ప్రభుత్వం కూడా తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన 6 గ్యారంటీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు సిపిఎం పార్టీ కార్యకర్తలు నాయకులు ఆణిముత్యం లాగా ఉంటారని అమరజీవి సీతారామ ఏచూరి గారు నిరూపణ చేశారు ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దుగ్గి కృష్ణ సిపిఎం సీనియర్ నాయకులు నాగభూషణం మండల కార్యదర్శి అంబటి శ్రీనివాస్ రెడ్డి బాధావ శ్రీను కొండల్ రమణ శ్రీరాములు రమణ మరియు నూతన కార్యదర్శిగా కిన్నెర రామచంద్రయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు సహకార దర్శిగా దేగల రాంబాబుని ఎన్నుకోవడం జరిగింది కార్యక్రమంలో ఇంకా కొంతమంది తదితరులు పాల్గొన్నారు

# దుగ్గినేని రామారావు దశదిన కార్యక్రమానికి హాజరైన కాంగ్రెస్ నాయకులు



ఏన్కూర్ సూర్య మేజర్ న్యూస్

మండల పరిధిలోని శ్రీరామగిరి గ్రామానికి చెందిన దుగ్గినేని రామారావు ప్రమాద వశాత్తు విద్యుత్ షాక్ తో మృతి చెందారు. సోమవారం ఆయన దశదిన కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పువాళ్ళ దుర్గాప్రసాద్, మాజీ ఎమ్మెల్సీ పోట్ల నాగేశ్వరరావు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చి కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు గుప్తా వెంకటేశ్వరావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు స్వర్ణ నరేందర్, నాయకులు వేముల కృష్ణ ప్రసాద్, వడ్డే నారాయణరావు, వాసిరెడ్డి నాగేశ్వరరావు, మేడ ధర్మారావు, గుర్రం రవి, నల్లమల శివకుమార్, మాలోత్ నరసింహారావు, ముక్తి వెంకటేశ్వర్లు, కొనకంచి రామకృష్ణ, కొనకంచి వెంకటేశ్వర్లు, ఎల్లమద్ది జనార్ధన్, సౌంద్, తాళ్లూరి నరసింహారావు, మాదినేని లెనిన్, జనార్ధన్, దుగ్గిన రామారావు తదితరులు పాల్గొన్నారు.

# యస్ బి ఐటీని సందర్శించిన జె యన్ టి యూ బృందం









**ఖమ్మం, సూర్య బ్యూరో**

అటానమస్ హెరీదాను దక్కించుకున్న యస్.బి.ఐ.టి. కళాశాలను తదను గుణంగా పాటిస్తున్న ప్రమాణాలను ప్రత్యక్షంగా సందర్శించటం ఆనం దాన్ని కలిగించినట్లు జె.యన్.టి.యు రిజిస్ట్రార్ ప్రొఫెసర్ కె. వెంకటే శ్వరరావు తెలిపారు. సోమవారం కళాశాలను సందర్శించిన జె. యన్. టి.యు బృందం వరద బాధిత విద్యార్థులను, సిబ్బందిని పరామర్శి ంచినట్లు కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులతోను, సిబ్బందితోను వారు ముఖాముఖీ ముచ్చటించారు. ఈ విద్యాసంవత్సరంలో 100 శాతం ప్రవేశాలు సాధించటం లో కళాశాల మేనేజ్మెంట్ మరియు అధ్యాపకులు కీలక పాత్ర వహించినట్లు వారు తెలిపారు.తదనంతర కార్యక్రమంలో వరద బాధిత విద్యార్థులకు, సిబ్బందికి నిత్యావసర వస్తువులను, ఆర్థిక సహాయాన్ని అందించారు. కళాశాలలో ఈ విద్యా సంవత్సరం ప్లేస్మెంట్స్ పొందిన విద్యార్థులను వారు ప్రత్యేకంగా అభినందించారు. కళాశాలలోని ల్యాబ్స్ మరియు ఇతర మౌలిక సదుపాయాలను సందర్శించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డా. జి. రాజ్ కుమార్ కళాశాల ప్రొఫైల్ ను వారికి వివరించి, కళాశాల అటానమస్ హెూదాకు సహకరించిన యూనివర్శిటికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. న్యాక్ 'ఏ ప్లస్' మరియు అటానమస్ హెూదాను దక్కించుకున్న తరువాత మొట్టమొదటి సారి తమ కళాశాలను సందర్శించిన జె.యన్.టి.యు. బృందానికి కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా. జి. ధాత్రి కృతజ్ఞతలు తెలియ చేసారు. ఇంకా ఒక విద్యా సంవత్సరం మిగిలి ఉండగానే ప్లేస్మెంట్స్ సాధించిన విద్యార్థులను బృందానికి పరిచయం చేసారు. ఉద్యోగాలు సాధించటంలో కళాశాల అందించిన వివిధ శిక్షణా కార్యక్రమాలను వారికి వివరించారు. ఈ సందర్భంగా జె.యన్.టి.యు. రిజిస్ట్రార్ మరియు ప్రొఫెసర్ను కళాశాల చైర్మన్ మెమెంటోలతో సత్కరించారు. కళాశాలను సందర్శించిన జె.యన్.టి.యు. బృందంలో ప్రొఫెసర్ రవీందర్ రెడ్డి, ప్రొఫెసర్ వెంకటేశ్వరరెడ్డి మరియు ప్రొఫెసర్ రమేష్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డా. కె. అమిత్ బింధాజ్, అకడమిక్ డైరెక్టర్స్, ప్రో. గంధం శ్రీనివాసరావు, డాఎం కృష్ణకాంత్, డా.ఎ.వి.వి. శివ ప్రసాద్, జి. ప్రవీణ్ కుమార్, డా.జె. రవీంద్రబాబు, డా.యన్. శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థి దశ నుండి క్రీడల్లో నైపుణ్యత చూపాలి

**- ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు**
**-ముగిసిన జిల్లా స్థాయి టెన్నిస్ టోర్నమెంట్**
**-ఫైనల్స్ విజేతలకు బహుమతి ప్రదానం**
**-బొర్ర నరేష్ దంపతులను సన్మానించిన ఎమ్మెల్యే**



**పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)–**

పట్టణంలోని శ్రీనివాస్ కాలనీలో జరిగిన జిల్లాస్థాయి టెన్నిస్ టోర్నమెంట్ కు అతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే కూనమనేని సాంబశివరావు కు అసోసియేషన్ ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ క్రీడల పట్ల శ్రద్ధ వహిస్తున్న పిల్లలను విద్యార్థి దశ నుండి క్రీడల్లో నైపుణ్యత చూపాలని, అదేవిధంగా చదువులో కూడా రాణించాలని అటు విద్య ఇటు క్రీడ ఉంటేనే జీవితంలో క్రమశిక్షణ అనేది వస్తుందని తెలిపారు. టెన్నిస్ మైదానానికి ప్రాథమికంగా ఏ విధమైన సహాయం కావాలన్నా ఎమ్మెల్యే నిధులనుండి ఏర్పాటు చేస్తానని తెలిపారు. టెన్నిస్ తో పాటు బాస్కెట్ బాల్ కోర్టు కూడా మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. సౌత్ ఆఫ్రికాలో సాఫ్ట్వేర్ ఉద్యోగిగా పని చేస్తూన్న, ప్రస్తుత కొత్తగూడానివాసి అయిన బొర్రా నరేష్ ను ఎమ్మెల్యే కూనమనేని సాంబశివరావు శాలువాతో సన్మానించడం జరిగింది. అనంతరం ఎమ్మెల్యే కునంనేని ను జిల్లా టెన్నిస్ అసోసియేషన్ మెమొంటో అందజేయడం జరిగింది. పిల్లల విభాగము నుండి మొదటి విజేత ప్రవస్తి, ద్వితీయ విజేతగా భాను శ్రీ ,తృతీయ విజేతగా దేశ్వంత్ లకు బహుమతులు అందజేశారు. పలుమార్లు వర్షం ఆటంకం వలన 45 సంవత్సరాలు పైబడిన వారిలో భద్రాచలం టీం నుండి సలీం, దిలీప్ వర్సెస్ ఏటిపి టీం నుండి అన్నం వెంకటేశ్వర్లు ,డాక్టర్ యుగంధర్ రెడ్డి. అదేవిధంగా 35సంవత్సరాల పై వయస్సు ఉన్న వారిలో నవభారత్ టీం నుండి నాగరాజు , అశోక్ వర్సెస్ ఏటీపీ నుండి భాస్కర్, కబీర్లను విజేతలుగా ప్రకటించారు. అనంతరం సందర్భంగా జిల్లా టెన్నిస్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ యుగేందర్ రెడ్డి మాట్లాడుతూ ఈ టోర్నమెంట్ కు సహకరించిన ఏటీపీ సభ్యులందరికీ ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా విజేతలకు బహుమతులు స్పాన్సర్ చేసి తమ గొప్పతనాన్ని చాటుకున్న బి ఎస్ రావు కు , అసోసియేషన్ సీనియర్ క్రీడాకారులకు టీషర్ట్స్ అందించిన కృష్ణారావు, పిల్లలకు టీషర్ట్స్ అందించిన అబ్బాస్ ఎంటర్ప్రైజెస్ యాజమాన్యానికి , పాల్వంచ టెన్ని స్ అసోసియేషన్ సీనియర్, జూనియర్ క్రీడాకారులకు ధన్యవాదాలు తెలిపారు. రానున్న తరాలకు టెన్నిస్ క్రీడను అందించాలన్న తమ సంకల్పానికి తల్లిదండ్రులు ఇస్తున్న మద్దతును ధన్యవాదాలు తెలిపారు. ఇంత చక్కటి కార్యక్రమాన్ని ముందుకు తీసుకు వెళుతున్న నా సోదర సమానుడైన బొర్రా నరేష్ దంపతులను సన్మానించుకోవడం అదృష్టంగా భావిస్తున్నామన్నారు.

# విద్యార్థులు క్రీడలతో పాటు విద్యలో రాణించాలి

**-జడ్.పి.హెచ్.ఎస్ హైస్కూల్‌లో 68వ స్కూల్ జోనల్ గేమ్స్ ప్రారంభం**



**చుంచుపల్లి,సూర్య(మేజర్ న్యూస్)–**

మండలపరిధిలోని రుద్రంపూర్ జడ్.పి.హెచ్.ఎస్ హైస్కూల్ లో 68వ స్కూల్ జోనల్ గేమ్స్ సోమవారం ప్రారంభమయ్యాయి. హైస్కూల్ హెచ్ ఎం బాలజీ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమా నికి ముఖ్య అతిధులుగా స్థానిక ఎమ్మెల్యే కూననేని సాంబశివ రావు, డిఎస్పి అబ్దుల్ రహమాన్ హాజర య్యారు. ఈ సందర్భంగా జ్యోతి ప్రజ్వలన, స్పోర్ట్స్ ఫ్లాగ్ ఎగరవేసి క్రీడాకారులను ఉద్దేశించి వారు మాట్లాడుతూ విద్యార్థులు సంతోషంగా ఆడుతూ, పాడుతూ సంతోషంగా చదవాలని తద్వారా ఊరికి రాష్ట్రానికి తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలన్నారు. అనంతరం అండర్ 17 బాల బాలికలకు పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో టేకులపల్లి గర్ల్స్ కబడ్డీ విన్నర్స్ గా, వాలీబాల్ కొత్తగూడెం విన్నర్స్ గా నిలిచారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ, ఎంఆర్ఓ, సిఐ, ఎస్జీఎఫ్ నరేష్ మిడిదొడ్డి సుజాత,ఐదు మండలాల ఎ ి ఈటిలు ప్రధానోపాధ్యాయులు, రుద్రంపూర్ స్థానిక నాయకులు పాల్గొన్నారు. దాతల సహాయంతో అన్ని మండల నుంచి వచ్చిన క్రీడాకారులకు భోజన సౌకర్యం కల్పించారు.

# డంపింగ్ యార్డును ఎత్తివేయాలి

## -ప్రజల ఆందోళనకు సిపిఐ పూర్తి మద్దతు
## -జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్



**ఖమ్మం,సూర్య (మేజర్ న్యూస్):**
ప్రజలు రోగాల బారీనపడేందుకు కారణమవుతున్న రాపర్తి నగర్ డంపింగ్ యార్డును వెంటనే ఎత్తి వేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ డిమాండ్ చేశారు. దాదాపు ఐదు కాలనీల పరిధిలోని వేలాది మంది ఇబ్బందులుపడుతున్నా అధికార యంత్రాంగం నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తుందని స్పందించకపోతే సిపిఐ పక్షాన -ఆందోళనను ఉధృతం చేస్తామని ఆయన తెలిపారు. నాలుగు రోజులుగా డంపింగ్ యార్డును ఎత్తివేయాలని డిమాండ్ చేస్తూ ఆందోళన చేస్తున్న స్థానికులకు సోమవారం దీక్షా శిబిరం వద్దకు చేరుకుని దీక్షలకు సంఘీభావం ప్రకటించారు. నగరంలోని చెత్తను ఇక్కడకు తీసుకు వచ్చి వేయడం ద్వారా దుర్గంధం వస్తుందని డంపింగ్ యార్డు చుట్టూ ఉన్న ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని శ్వాసకోశ వ్యాధులకు గురై ప్రాణాలు కోల్పోతున్నారని ప్రసాద్ తెలిపారు. ఆందోళనలు జరిగినప్పుడు అధికార యంత్రాంగం ముఖం చాటేయడం ఆ తర్వాత షరామామూలే అన్నట్లుగా వ్యవహరిస్తున్నారని ప్రసాద్ ఆరోపించారు. డంపింగ్ యార్డు మార్చకపోతే ఆందోళనను ఉధృతం చేస్తామన్నారు. మద్దతు తెలిపిన వారిలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పోటు కళావతి, మేకల శ్రీనివాస్ తదితరులు ఉండగా దీక్షల్లో సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు బోడా వీరన్న, వివిధ పార్టీల నాయకులు పగడాల నాగేశ్వరరావు, గాలి క్రాంతి కుమార్, నాగాచారి, పాలడుగు నాగేశ్వరరావు, రాము, వెంకన్న, బానోత్ చంద్రరావు, విజయ, సోమిరెడ్డి ఉపేందర్ రెడ్డి, నల్లమోతు కోటేశ్వరరావు, శెట్టి రవీందర్, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. డంపింగ్ యార్డును నిరసిస్తూ జరిగిన ఆందోళనకు ఇడ్లీ గరం బండ్ల సంఘం, లంబాడ పోరాట హక్కుల సమితి తదితర సంఘాలు మద్దతునిచ్చాయి.

# కార్మికుల సమస్యలపై నికరంగా పోరాడేది సిఐటియు మాత్రమే





**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**
దేశవ్యాప్తంగా కార్మికుల సమస్యలపై నిజాయితీగా, నిలకడగా పోరాటాలు చేసే సంఘంగా సి. ఐ టి.యు.కు గుర్తింపు వుంది అని, యాజమాన్యాల ఒత్తిడికి లొంగకుండా కార్మికుల ప్రయోజనాలే పరమావధిగా సి.ఐ.టి.యు.భావిస్తుందని సి.ఐ.టి. యు.రాష్ట్ర కమిటీ సభ్యులు యర్రా శ్రీకాంత్ పేర్కొన్నారు. ఖమ్మం బైపాస్ రోడ్ పెద్ద కూరగాయల మార్కెట్ లో సి.ఐ.టి. యు హమాలీ నూతన కమిటీ సమావేశంలో అయన మాట్లాడారు. ఈ సందర్భ ంగా బైపాస్ రోడ్ పెద్ద కూరగాయల మార్కెట్ లో కార్మికుల విశ్రాంతి హల్ లో జరిగిన మీటింగ్ శ్రీకాంత్ మాట్లాడుతూ ఖమ్మం నగరంలో వందల సంఖ్యలో సిఐటియుకు అనుబంధంగా వందల సంఖ్యలో రంగాలు వారిగా వివిధ సంఘాలు వున్నా యని, ప్రతి సందర్భంలోనూ కార్మికుల ప్రయోజనాలే పరమా వధిగా భావించి నిజాయితీగా కార్మికుల పట్ల చిత్తశుద్ధితో పోరాటాలు నిర్వహించేది కేవలం మా సంఘం మాత్రమే అని స్పష్టం చేశారు. ఖమ్మం బైపాస్ కూరగాయల మార్కెట్ లో వారు పడుతున్న కష్టాలకు అనుగుణంగా సరియైన వేతనం హమాలీలకు వచ్చే విధంగా తగిన పోరాటం చేస్తామని తెలిపారు. దేశంలోని ప్రతి కార్మికుడు కు నెలకు కనీస వేతనం 25 వేలు వచ్చే విధంగా రాబోయే కాలంలో కార్మిక సంఘాలను కలుపుకుని పోరాటాలు చేయబో తున్నట్లు పేర్కొన్నారు. మోడీ ప్రభుత్వంలో సగటు కార్మికుడు కష్టాలు పడుతున్నాడు అని, వారు ఇబ్బందులు తొలగి పోవాలంటే బి.జే.పి విధానాలకు వ్యతిరేకంగా జరిగే ఉద్యమాల్లో పెద్ద ఎత్తున పాల్గొనాలని వారు కోరారు. ఈ సంద ర్భంగా కూర గాయల మార్కెట్ హమాలీ వర్కర్స్ యూనియన్ సిఐటియు నూతన కమిటీ ను ఎన్నుకోను న్నారు.గౌరవ అధ్యక్షు లు వై.విక్రమ్ ,గౌరవ సలహాదార్ అరిగే బీరప్ప అధ్యక్షులు గొడుగు సైదులు ఉపా ధ్యక్షులు శనిగరపు శీను ఉపాధ్యక్షులు ఆకుల ఎంకన్న ప్రధాన కార్యదర్శి మేడబోయిన సీతయ్య సహాయ కార్యదర్శి బడికే నరసింహ సహాయ కార్యదర్శి కర్రే రమేష్ సహాయ కార్యదర్శి చిన్న ఇస్తారి కోశాధికారి వేముల సత్యనారాయణ ను ఎన్నుకోనున్నారు. ఈ కార్యక్రమంలో భుక్యా శ్రీనివాసరావు రావు, బండారు యాకయ్య, బోడపట్ల సుదర్శన్, భుక్యా ఉపేంద్ర నాయక్, బీరప్ప పాల్గొన్నారు.

# వృద్ధాశ్రమంలో పండ్లు పంపిణీ చేసి మొక్కలు నాటిన ప్రముఖ సామాజికవేత్త చిలుముల రమేష్

**కామేపల్లిసూర్య మేజర్ న్యూస్**
కామేపల్లి మండలం తాళ్ల గూడెం మార్తా హోమ్ వృద్ధాశ్రమంలో ప్రముఖ సామాజికవేత్త, జాతీయ ఉత్తమ అవార్డు గ్రహీత, సీనియర్ జర్నలిస్ట్ చిలుముల రమేష్ సోమ వారం పండ్లు పంపిణీ చేసి మొక్కలు నాటారు.తన పుట్టినరోజు సందర్భంగా వృద్ధాశ్రమంలో వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. అనంతరం ఆశ్రమం ఆవరణలో మొక్కలు నాటి నాటిన మొక్కలకు నీళ్లు పోసి రక్షణ కవచాలను ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో మార్తా హోమ్ నిర్వాహకులు గుంటి శ్యామ్ సన్, మాజీ వార్డు సభ్యులు నల్లమోతు వెంకట నరసయ్య, గ్రామీణ వైద్యుల సహాయక సంఘం జిల్లా నేత దారా సుందర్ రావు, ప్రముఖ కాంట్రాక్టర్ రా మల్ల రామ్మూర్తి, జర్నలిస్టు జర్పుల రమేష్ పాల్గొన్నారు. స్వచ్ఛందంగా ముందుకు వచ్చి



ఆశ్రమంలో పండ్లు పంపిణీ చేసి మొక్కలు నాటిన సామాజికవేత్త రమేష్ ను ఆశ్రమం నిర్వాహకులు గుంటి శ్యామ్ సన్, గ్రామస్తులు, వృద్ధులు అభినందిం చారు. రమేష్ నిర్వహిస్తున్న సామాజిక సేవా కార్యక్రమాలను వారు ప్రశంసించారు.

కాగా రమేష్ పుట్టినరోజు సందర్భంగా శుభాకాంక్షలు వెల్లు వెత్తాయి.ప్రజలు, ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, అధికా రులు, ఉద్యోగులు, యువజనులు, కార్మిక, కర్షకులు , స్వచ్ఛంద సేవకులు, రాజకీయ పక్షాల శ్రేణులు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపి రమేష్ నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలను ప్రశంసించడం జరిగింది.

# టోలేట్‌ను ప్రారంభించిన ప్రాజెక్ట్ డైరెక్టర్





**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**
కోదాడ-ఖమ్మం జాతీయ రహదారి లోని పైనంపల్లి వద్ద ఏర్పాటు చేసిన టోలేట్ ను సోమవారం జాతీయ రహదా రుల ప్రాధికారిక సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ కర్నెటి దివ్య ప్రారం భించారు. కోదాడ-ఖమ్మం జాతీయ రహదారి 365 (ఏ) మొత్తం 31.800 కి.మీ. రహదారి ని నిర్మించారు.ఇందు కోసం టోల్ ప్లాజా ను నేలకొండపల్లి మండలం లోని పైనంపల్లి వద్ద 12.450 కి.మీ. టోల్ ప్లాజా ను నిర్మించారు.టోల్ వసూలు పై తీసుకోవాల్సిన జాగ్రతల పై కంపెనీ సిబ్బంది కి పలు సూచనలు, సలహాలను అందించారు. ఈ కార్యక్రమంలో టెక్నికల్ మేనేజర్ బీ.వెంకటేశ్వర్లు, ఇంజనీర్ లు జీ.కిరణ్, సి.హెచ్.తేజ,సురేష్, శ్రీనాథ్.ప్రసాద్,అదానీ గ్రూపు సంస్థ ప్రతినిధులు డి. సత్యానాధ్,సురేష్, పవర్మేక్ ప్రతినిధులు అమర్నాథ్ వన్ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ అరెస్టలతో ప్రజా ఉద్యమాలను ఆపలేరు



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**
అక్రమ అరెస్టులతో ప్రజా ఉద్యమాలను ఆపలేరని సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా మాస్లైన్ పాలేరు డివిజన్ నాయకులు పగిడిక త్తుల రామదాసు అన్నారు. నేలకొండపల్లి పోలీసులు అరెస్ట్ చేసిన సందర్భంగా సోమవారం విలేకర్లతో మాట్లాడుతూ... మంత్రి శ్రీనివాసరెడ్డి పర్యటన సందర్భంగా పోలీసులు అక్రమంగా అరెస్ట్ చేశారని అన్నారు.తక్షణమే సాగర్ జలాలు విడుదల చేయాలని కోరారు. ఎండిపోతున్న వరి పంటలను కాపాడాలని కోరారు.రైతులకు పరిహారం ఎకరానికి రూ.30 వేలు చెల్లించాలని డిమాండ్ చేశారు.ప్రజల కోసం పని చేసే నాయకులను అరెస్ట్ చేయటం దారుణం అన్నారు.ఈ కార్యక్రమంలో ఇప్టూ పాలేరు ఏరియా కమిటి ఉపాధ్యాక్షుడు పెద్దపాక వెంకన్న,చిర్రా భిక్షం పాల్గొన్నారు.

# ప్రభుత్వ పధకాల పై విస్తృతంగా ప్రచారం చేయాలి

## -మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**
తెలంగాణ ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాల పై విస్తృతంగా ప్రచారం చేయాలని నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు సూచించారు.మండలం లోని బైరవునిపల్లి గ్రామంలో గుండపనేని కృష్ణవేణి తన అనుచరులతో కలిసి కాంగ్రెస్ లో చేరారు.వీరికి కండువా కప్పి సాదారంగా అహ్వానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాల పై ఆకర్షితులై పార్టీలో చేరుతున్నారని అన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ అన్ని స్థానాలను కైవసం చేసుకోవాలని అన్నారు. అందకు ప్రతీ కార్యకర్త సైనికుల్లా పని చేయాలని సూచించారు.పార్టీలో చేరిన ప్రతీ ఒక్కరికి పార్టీ అండగా ఉంటుందని పేర్కొన్నారు.పార్టీ బలోపేతానికి శక్తి వంచన లేకుండా కృషి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ శాఖమూరి రమేష్,గ్రామ శాఖ అధ్యక్షుడు గొల్ల శ్రీనివాసరావు,మాజీ ఎంపీటీసీ మరికంటి ఉమారాణి,రమేష్,గండు సైదులు,పోరంపల్లి వెంకట పిప్పయ్య తదితరులు పాల్గొన్నారు.

## కల్లూరు పెద్ద చెరువు అలుగు కాలువ ఆధునికీకరణ పనులకు శ్రీకారం



కల్లూరు సూర్య మేజర్ న్యూస్ సెప్టెంబర్ 23 : కల్లూరు లోని ప్రధాన జలసిరిగా నిలిచిన పెద్ద చెరు వు అలుగు పంట కాలువ ఆధుని కీకరణ పనులకు సోమవారం తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ సమక్షంలో రైతులు భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు గత అనేక సంవత్సరాలుగా ఈ అలుగు కాలువ లో తూటి కాడ మట్టి పేరుకు పోయి పంట పొలాలకు సక్రమంగా నీరు అందని దుస్థితి ఈ విషయమై పెద్ద చెరువు ఆయకట్టు రైతులు కాంగ్రెస్ పార్టీ నాయకులు పసుమర్తి చంద్రరావు ద్వారా సత్తుపల్లి మహిళా శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దృష్టికి తీసుకువెళ్లడంతో స్పందించిన ఆమె తగిన చొరవ చూపారు దీంతో ఎమ్మెల్యే సొంతంగా ఈ కాల్వ పనులను చేపట్టేలా నిధులకు ఆమోదం తెలిపారు సదరు కాల్వ పనులకు తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ సమక్షంలో రైతులు ఎమ్మెల్యే రాగమయి కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో కల్లూరు ఏఎంసి భాగం నీరజాదేవి ప్రభాకర్ చౌదరి కాంగ్రెస్ పార్టీ నాయకులు పసుమర్తి చంద్రరావు లక్కినేని కృష్ణ ఏనుగుసత్యం బాబు పాపభత్తిని నగేష్ ఎస్ కే యాకూబ్ అలీ మాదిరాజు అన్నమరాజు లక్కినేని రమేష్ భూక్యా శివకుమార్ నాయక్ ఎస్ కే ఉస్మాన్ తురబ్ అలీ ధామాల రాజు తదితరులు పాల్గొన్నారు

## డంపింగ్ యార్డ్ తరలింపు దీక్షలకు పలు సంఘాల సంఘీభావం



ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్): స్థానిక దానవాయిగూడెం ప్రాంతంలో ఏర్పాటు చేసిన డంపింగ్ యార్డ్ ను తరలించాలని గత నాలుగు రోజులుగా పార్టీలకతీతంగా డంపింగ్ యార్డ్ పోరాట కమిటీ ఆధ్వర్యంలో చేస్తున్న దీక్షలకు సోమవారం ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ప్రజా సంఘాల ఐక్యవేదిక , వీరనారీమణుల ఆశయ సాధన సమితి లు సంఘీభావం ప్రకటించాయి . ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ప్రజా సంఘాల ఐక్యవేదిక నాయకులు బానోతు బద్రు నాయక్ , వీర నారీమణుల ఆశయ సాధన సమితి జిల్లా అధ్యక్షురాలు భూక్యా ఉపేంద్ర బాయి , జిల్లా ప్రధాన కార్యదర్శి మామిడాల ఝాన్సీ , ఉపాధ్యక్షురాలు త్రివేణి , గౌరవ సలహాదారులు పుల్లూరు నాగయ్య లు ఈ సందర్భంగా మాట్లా డుతూ డంపింగ్ యార్డ్ వల్ల స్థానిక ప్రజానీకం పడుతున్న బాధలను వెల్లడించారు . ప్రజల కోరిక మేరకు ఇక్కడి నుండి డంపింగ్ యార్డ్ ను తరలించాలని డిమాండ్ కార్యక్రమంలో వీరనారీమణుల ఆశయ సాధన సమితి నాయకులు భవాని , జ్యోతి పాల్గొన్నారు.

# మండల కేంద్రంలో ప్రజావాణి

-సమస్యలపై అర్జీలు సమర్పించిన ప్రజలు, -స్వీకరించిన ప్రత్యేకాధికారులు

-పరిష్కారానికి కృషిచేస్తామని వెల్లడి

-కాకరవాయి గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ కొత్తపల్లి సరిత తన భూమిని ఇండియన్ గ్యాస్ ఓనర్ కశ్యప పై ఫిర్యాదుఅక్రమంగా ఆక్రమించారని ఫిర్యాదు

-తిరుమలాయపాలెం మండలం నుంచి సుబ్బులేడు మండలాన్ని ఏర్పాటు చేయాలని ఫిర్యాదు చేసిన కాంగ్రెస్ నాయకులు






తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :- తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక చేపట్టిన కార్యక్రమాల్లో ఒకటి ప్రజావాణి కార్యక్రమం ఒకటి ప్రజావాణి అనేది గొప్ప కార్యక్రమమని, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి అని మండల ఎంపీడీఓ. షేక్ షీలార్ సాహెబ్ అన్నారు. తిరుమలాయపాలెం ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజావాణి కార్యక్రమంలో ఎంపీడీవో. షేక్ షీలార్ సాహెబ్ తహసీల్దార్ పివి రామకృష్ణ , ఎస్ఐ కూచిపూడి జగదీష్ ఆధ్వర్యంలో ప్రజావాణి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రజల నుంచి ఫిర్యాదులు, వినతులను స్వీకరించారు. కాకరవాయి గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ కొత్తపల్లి సరిత తన యొక్క భూమిని అదే గ్రామానికి చెందిన మరో మాజీ ఎంపిటిసి కశప్ప ఆక్రమించాడు అంటూ బాధితురాలు తమకు న్యాయం చేయాలని ఫిర్యాదు చేసింది . అలాగే తిరుమలాయపాలెం మండలంలో నుంచి బ్లేడు మండలాన్ని ఏర్పాటు చేయాలని 12 గ్రామపంచాయతీలతో నూతన మండలాన్ని ఏర్పాటు చేయాలని కోరుతూ వినతిపత్రానందించిన కాంగ్రెస్ నాయకులు మందడి ఇజ్రాయిల్ ప్రజావాణిలో స్వీకరించిన ఆయా ఫిర్యాదులకు, అర్జీలకు సంబంధిత శాఖల అధికారులు త్వరగా పరిష్కార మార్గం చూపుతారని అధికారులు తెలిపారు.

## కష్టపడ్డ ప్రతి కార్యకర్తను కాపాడుకుంటాం!

-కుర్నవల్లి రాజకీయాలపై ఆరా తీసిన సంభాని



వైరా. తల్లాడ.సూర్య మేజర్ న్యూస్:- ఎన్నో నిర్బంధాలకు, ఆటుపోట్లను ఎదుర్కొని కష్టకాలంలో కూడా పార్టీ జెండాను మోసి కాంగ్రెస్ పార్టీకి అండగా నిలబడి రాష్ట్రంలో పార్టీని అధికారంలోకి తీసుకురావడానికి కష్టపడ్డ ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటామని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మాజీ మంత్రి సంభాని చంద్రశేఖర్ అన్నారు. వేంసూరు మండలంలోని కల్లూరుగూడెం గ్రామంలో కాంగ్రెస్ నాయకుడు తుంబూరు లక్ష్మిరెడ్డి నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న ఆయనను తల్లాడ మండలం కుర్నవల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ యువజన నాయకుడు నల్లబోతు నాగమల్లేశ్వరరావు మర్యాదపూర్వకంగా కలిశాడు. అనంతరం గ్రామంలో జరుగుతున్న రాజకీయ స్థితిగతులపై చంద్రశేఖర్ ఆరా తీసినట్లు సమాచారం. ఆర్థికంగా,బలహీనంగా ఉన్న సమయంలో కూడా పార్టీని వీడకుండా పార్టీ గెలుపు కోసం అహర్నిశలు కష్టపడి పనిచేసిన సామాన్య కార్యకర్తలకు సరైన గుర్తింపు పార్టీలో లభించడం లేదని,ఆర్థికంగా బలంగా ఉన్న వారికి,ఒక సామాజిక వర్గ నాయకులకే పార్టీలో పనులు జరుగుతున్నాయని తన ఆవేదనను సంబాని దృష్టికి తీసుకెళ్లినట్లు నాగమల్లేశ్వరరావు తెలిపారు. పార్టీలో సమన్యాయం పాటిస్తూ పార్టీ కోసం కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు న్యాయం జరిగేలా తన వంతు ప్రయత్నం చేస్తానని హామీ ఇచ్చినట్లు నల్లబోతూ నాగమల్లేశ్వరరావు తెలిపారు.

## పాస్టర్ సోయం జాన్ అకాల మరణం బాధాకరం- ఎమ్మెల్యే జారె



దమ్మపేట,సూర్య (మేజర్ న్యూస్)- మండలపరిధిలోని రాచూరుపల్లి గ్రామంలో చర్చి పాస్టర్ గా విధులు నిర్వహిస్తున్న సోయం జాన్ సోమవారం అకాల మరణం చెందారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే జారె ఆదినారాయణ వారి భౌతిక కాయానికి పూలమాలవేసి ఘన నివాళి అర్పించారు. అనంతరం మరణానికి గల కారణాలు స్థానికుల ద్వారా తెలుసుకొని కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసారు. నివాళులర్పించిన వారిలో మండల కాంగ్రెస్ నాయకులు, స్థానిక కాంగ్రెస్ నాయకులు, సంఘస్తులు, స్థానిక గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

## రేషన్ డీలర్లకు గౌరవ వేతనం ఇవ్వాలి- ఎంపీకి వినతి



టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్)- కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా రేషన్ డీలర్లకు రూ 5000 ల గౌరవ వేతనం ఇవ్వాలని రేషన్ డీలర్ల సంఘం నాయకులు సోమవారం మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్ కు వినతి పత్రం అందజేసారు. ఈ సందర్భంగా మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు మాట్లాడారు. ఈ విషయాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి దృష్టి కి తీసుకెళ్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రేషన్ డీలర్ల సంక్షేమ సంఘము జిల్లా అధ్యక్షులు ఉక్.శేఖర్ రావు ,జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్.దేవ్సింగ్, జిల్లా ఉపాధ్యక్షురాలు , బి.రామా, జిల్లా కోశాధికారిబి. బాలు, డీలర్లు ఎ. సంతులల్, ఎల్.చందర్,బి. వెంకన, జి. హేమచందర్ , జి కళ్యాణ్, హన్మకొండ జిల్లా అధ్యక్షులు దరావత్ మోహన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఇల్లందు పట్టణంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పర్యటన



పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు

**ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)-** రాష్ట్ర గృహ నిర్మాణ,రెవెన్యూ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఇల్లందు నియోజకవర్గంలో మంత్రి హోదాలో మొట్టమొదటిసారిగా సోమవారం పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన పట్టణంలోని లేక్ పార్క్ లో స్విమ్మింగ్ పూల్ నిర్మాణ పనులకు , అనంతరం మోడల్ మార్కెట్ భువన ప్రహరి గోడ నిర్మాణానికి,బుగ్గవాగు రిటర్నింగ్ వాల్ పనులకు శంకుస్థాపనలు చేశారు. అనంతరం ఆర్ అండ్ ఆర్ కాలనీలో నూతంగా ఏర్పాటు చేసిన పార్క్ ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్ఏ కొరం కనకయ్య, మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పొరిక బలరాం నాయక్, భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ లు, ఇల్లందు మున్సిపల్ చైర్మన్ దమ్మల పాటి వెంకటేశ్వరరావు, ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మువ్వా విజయ బాబు,వైస్ చైర్మన్ జానీ, కౌన్సిలర్ లు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.



# సంక్షేమ హాస్టళ్లకు మెస్ చార్జీలు పెంచాలి

## ఏఐఎస్ఎఫ్ జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి అజిత్




**పాల్వంచ,సూర్య(మేజర్ న్యూస్) –** రాష్ట్ర ప్రభుత్వం హాస్టల్ సంక్షేమ హాస్టల్ల పై చిత్త సుద్ది చూపించాలని అఖిల భారత విద్యార్థి సమైక్య ఏఐఎస్ఎఫ్ జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి వరక అజిత్ అన్నారు. స్థానిక పాల్వంచ చంద్ర రాజేశ్వరరావు భవన్‌లో జరిగిన ఏఐఎస్ఎఫ్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ సంక్షేమ హాస్టల్లో చదువుకునే విద్యార్థులు గిరిజన, పేద విద్యార్థులని పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్ చార్జీలు పెంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా విద్యార్థి సంక్షేమ హాస్టల్ విద్యార్థులకు నాణ్యమైన పౌష్టిక ఆహారం అందించడంలో ప్రభుత్వం విఫలం చెందుతుందని, 2016, 17 సంవత్సరాల లో ఆనాడు ఉన్న టిఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన మెనూనే ఆనాడు ఉన్న ధరలకు అనుగుణంగా మెనూ చాట్ మాత్రమే ఇప్పటికి కూడా హాస్టల్లో పెడున్నారన్నారు. ఇప్పుడున్న పరిస్థితుల్లో కాలం మార్పు అనుగుణంగా సరుకులు, కూరగాయల ధరలు, నిత్యవసర వస్తువుల ధరలువిపరీతంగా పెరగటం వల్ల సంక్షేమ రంగం లో అనేక సమస్యలు నెలకొన్నాయని విద్యార్థులకు వెంటనే పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్ చార్జీలు పెంచాలని కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 9 నెలలు గడుస్తున్నా ఇంకా సంక్షేమ రంగంపై కాంగ్రెస్ ప్రభుత్వం దృష్టి సారించలేదన్నారు.రాష్ట్ర ప్రభుత్వం స్పందించి మెస్ చార్జీలు పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు గుండాల సుజన్, నాయకులు రాజు, రాజు, కమల్, తదితరులు పాల్గొన్నారు.

# తెలుగు విశ్వవిద్యాలయానికి పొట్టి శ్రీరాములు పేరు కొనసాగించాలి





నూతన ప్రాజెక్టులకు సూరవరం ప్రతాపరెడ్డి పేరు పెట్టాలి

ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు దార రమేష్

ఎమ్మెల్యే, కలెక్టర్ కు వినతి పత్రం అందజేత

**చుంచుపల్లి, సూర్య (మేజర్ న్యూస్)-** తెలుగు విశ్వవిద్యాలయానికి పొట్టి శ్రీరాములు పేరు యదా విధంగా కొనసాగించాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో సోమవారం నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అనంతరం కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వినతి పత్రాన్ని అందజేసారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు దార రమేష్ మాట్లాడుతూ రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో పేరు మార్పుకు ఆమోదం తెలపడాన్ని తెలంగాణ రాష్ట్రంలో గాక ఇతర రాష్ట్రాలలో ఉన్నా యావత్ ఆర్యవైశ్యులతో పాటు తెలుగు భాషాభిమానులు తీవ్రంగా ఖండిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. పొట్టి శ్రీరాములు ఏ ప్రాంతానికో ఏ రాష్ట్రానికి చెందిన వ్యక్తి కాదని దేశం గర్వించదగ్గ నాయకుడని, భాష ప్రయుక్త రాష్ట్రాలకు ఏర్పాటుకు అర్జునుని హరిజనవ తేరినే లక్ష్యంగా స్వీకరించి హరిజనులకు దేవాలయాల ప్రవేశాలకై నిరాహార దీక్ష చేసి సమాజంలో వారి పట్ల ఉన్న వివక్షతను రూపుమాపిటకు తీవ్రంగా కృషి చేశారని ఆయన పేర్కొన్నారు. అటువంటి మహనీయుడు జ్ఞాపకార్థం తెలుగు విశ్వవిద్యాలయానికి అటువంటి మహనీయుని పేరును తెలుగు విశ్వవిద్యాలయానికి కొనసాగించాలని ఆయన డిమాండ్ చేశారు. సూరవరం ప్రతాపరెడ్డి సేవలు చిరస్మరణీయమని సందేహం లేదన్నారు. నూతనంగా ఏర్పాటు చేసే ప్రాజెక్టులకు సూరవరం ప్రతాపరెడ్డి పేరు పెట్టి గౌరవించాలన్నారు. ఈ విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరొకసారి పునర ఆలోచించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మహాసభ కార్యవర్గ సభ్యులు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గౌరవ అధ్యక్షులు పెండ్యాల విజయ భాస్కర్ , జిల్లా ప్రధాన కార్యదర్శి ఎలుగూరి నగేష్ కుమార్,కోశాధికారి చీమకుర్తి తాతా శ్రీనివాస్, వర్కింగ్ ప్రెసిడెంట్ ధారా యుగంధర్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ పెండ్యాల ప్రసాద్ రావు, కొత్తగూడెం పట్టణ అధ్యక్షులు ధారా నగేష్, సభ్యత్వ నమోదు కమిటీ చైర్మన్, జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి పల్లెర్ల చంద్రశేఖర్, దమ్మపేటమండల అధ్యక్షులు పసుమర్తి రామభద్రం, మండల అధ్యక్షులు ఉడత వెంకటేశ్వర్లు, చుంచుపల్లి మండల అధ్యక్షులు వారణాసి సురేష్, మణుగూరు మండల అధ్యక్షులు చిత్తలూరి రమేష్, లక్ష్మీదేవి పల్లి మండల అధ్యక్షుడు తెల్లాకుల డైమండ్ రావుజిల్లా, సమన్వయకర్త బిక్కుమల్ల సుధాకర్ ,ఉపాధ్యక్షులు: తమ్మిశెట్టి రమేష్, కడివెండి విశ్వనాథ్ గుప్తా, ధారా నరసింహారావు, నరేంద్రుల హేమంత్ ,కంచర్ల రామారావు, పసుమర్తి శ్రీనివాస్, తల్లాడ ఉపేందర్,గునిపాటి సుధాకర్, సహాయ కార్యదర్శి: దాచేపల్లి పిచ్చయ్య, వంకాయల అనంత సాయిప్రసాద్, దారా కిరణ్, కార్యవర్గ సభ్యులు సీమకుర్తి సురేష్, చిత్తలూరి జగన్, వెచ్చా శ్రీరాములు యువజన సంఘం ప్రధాన కార్యదర్శి తల్లాడ సాయికుమార్, కోశాధికారి కొదమూరు భాను ప్రకాష్, సాత్విక్, బసవయ్య, వారణాసి బాబు, గణేష్, కొదుమూరి సురేష్, నరేంద్రుల రిషి, తమ్మిశెట్టి విజయ్, వందనపు వీరభద్రం, డాక్టర్ జి వి రావు, ఓరుగంటి పండు, తదితరులు పాల్గొన్నారు.

# కొర్లకుంట కిషోర్ ఆధ్వర్యంలో రైన్ కోట్స్ పంపిణీ చేసిన సీఐ అశోక్ రెడ్డి



**అశ్వాపురం, సూర్య (మేజర్ న్యూస్)-** అశ్వాపురం గ్రామ పంచాయితీ పారిశుద్ధ్య కార్మికులకు ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1995-96 లో పదోవ తరగతి విద్యనభ్యసించిన విద్యార్థి కొర్లకుంట కిషోర్ అందజేసిన రెయిన్ కోట్ల పంపిణీ కార్యక్రమంలో సీఐ అశోక్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేకే ఫౌండేషన్ ద్వారా గత కొన్నేళ్లుగా అనేక సేవా కార్యక్రమాలు చేపట్టడం స్వగ్రామానికి చేదోడు వాదోడుగా నిలవడం సంతోషించదగ్గ విషయమని ఆయనను అభినందించారు. పంచాయితీ కార్మికుల సేవలను గుర్తించి వారికి వాన కోట్లను అందించడం ఆయన ఔదార్యానికి నిదర్శనం అన్నారు. ఫౌండేషన్ నెలకొల్పిన దగ్గర నుండి అనేక సేవలు చేస్తూనే కరోనా సమయంలో విపత్తును అధిగమించి ఎంతోమందికి నిత్యావసర వస్తువులను అందజేసి చేయూత నిచ్చారన్నారు. ముందు ముందు రోజుల్లో ఈ ఫౌండేషన్ ద్వారా మరిన్ని సేవా కార్యక్రమాలు చేసి ప్రజలకు చేరువ కావాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ గంటా వరప్రసాద్, ఎంపివో ముత్యాలరావు, ఏపీవో సీతారాములు, కార్యదర్శి మల్లేశం, వరలక్ష్మి కన్స్ట్రక్షన్స్ అధినేతలు వేములపల్లి రమేష్, వేములపల్లి కృష్ణార్జునరావు, కేకే ఫౌండేషన్ అధ్యక్షులు మల్లెబోయిన నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి గద్దల నాగేశ్వరరావు, సభ్యులు షేక్ నయీం, నాగుల్ పాషా, పుర ప్రముఖులు కొట్లకుంట నరేష్, చుంచు రామ మూర్తి, ఇసంపల్లి కృష్ణ, బాగం మహేష్, కాలవ శాంసన్, పంచాయితీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి కృషిచేసిన లాల్ సింగ్ జీవితం ధన్యమైంది : ఎమ్మెల్యే కూనంనేని

**పాల్వంచ,సూర్య(మేజర్ న్యూస్) –** మండలపరిధిలోని పాండురంగాపురం తండా భూక్య లాల్ సింగ్ నాయక్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు.సోమవారం వారి సంతాప సభలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు లాల్ సింగ్ చిత్రపటానికి పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటంచి మాట్లాడారు. లాల్ సింగ్ మంచి వ్యక్తిత్వం ఉన్న మనిషిఅని ప్రజల సమస్యలపై స్పందించి పరిష్కారం అవటానికి ప్రయత్నం చేసేవారని అన్నారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగడ సానుభూతి సంతాపం తెలియజేశారు. వారితోపాటు సంతాప సభలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం. కాంగ్రెస్ పార్టీ నాయకులు కోనేరు చిన్ని, సిపిఐ మండల కార్యదర్శి వీసంశెట్టి పూర్ణచంద్రరావు, సిపిఐ




సహాయ కార్యదర్శి గుండాల నాగరాజు, ఏఐటీయూసీ నాయకులు దుగ్గిరాల సుధాకర్, అన్నారపు వెంకటేశ్వర్లు, వైయస్ గిరి, ఇరుకులపాటి సుధాకర్, భరత్, కొత్త సురేష్, ఆదినారాయణ, అల్లి వెంకటేశ్వర్లు, తదితరులు నివాళులర్పించారు.

# చెన్నమ్మకు శ్రద్ధాంజలి ఘటించిన బిఆర్ఎస్ సీనియర్ నాయకులు



**అశ్వాపురం,సూర్య(మేజర్ న్యూస్ )-** మండలపరిధిలోని మొండికుంట గ్రామానికి చెందిన జెట్టి చెన్నమ్మ గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ సోమవారం ఉదయం ఎం,రీతి చెందారు. ఆమె మృతదేహానికి బి.ఆర్.ఎస్ పార్టీ మండలనాయకులు శ్రద్ధాంజలి ఘటించి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కొల్లు మల్లారెడ్డి, మాజీ సర్పంచ్ ముర్రి మల్లారెడ్డి, సీనియర్ నాయకులు జాలే రామకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## తహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా- లేబర్‌కోడ్ ప్రతుల దగ్ధం





లేబర్‌కోడ్‌లు రద్దు చేయాలని తహశీల్దార్‌కు వినతి

**అశ్వారావుపేట, సూర్య (మేజర్‌న్యూస్)-** కార్మికుల హక్కులను పారిశ్రామికవేత్తలు, యజమానుల ప్రయోజనాలు కోసమే నాలుగు లేబర్ కోడ్ లను కేంద్ర ప్రభుత్వం తీసుకువస్తుందని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు పిట్టల అర్జున్, ఐఎఫ్‌టియు జిల్లా నాయకులు ప్రభాకర్ అన్నారు. కేంద్ర కార్మిక సంఘాల ఆధ్వర్యంలో బ్లాక్ డే ను సందర్భంగా తహశీల్దార్ కార్యాలయం ముందు సోమవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ లేబర్ కోడ్‌లు అమల్లోకి వస్తే, కార్మిక సంఘాలు ఏర్పాటు చేసుకోవడం, సమస్యలపై సమ్మెలు నిర్వహించటం, యజమానులతో జీతభత్యాలపై బేర సారాలు ఆడే రాజ్యాంగ ప్రాథమిక హక్కులు దూరం అవుతాయని అన్నారు. ఇప్పటికే కార్మిక చట్టాల ఉల్లంఘన యాజమాన్య వర్గాల జన్మహక్కుగా మారిందని ఈ పరిస్థితిలో లేబర్ కోడ్‌లు అమలు చేయడం అంటే కార్మికులను కట్టు బానిసలు చేయడమేనని అన్నారు. వెంటనే లేబర్ కోడ్ లు రద్దు చేయాలని, కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, స్కీమ్ వర్కర్స్ ను కార్మికులుగా గుర్తించాలని, పెన్షన్ రూ.9వేలు ఇవ్వాలని, ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేయొద్దని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు భారతి, రాధా, కృష్ణవేణి, నాగమణి, యామిని, విష్ణుకుమారి, రమణ, సిపిఎం మండల కార్యదర్శి చిరంజీవి, ప్రజాపంథా నాయకులు బుచ్చిరాజు తదితరులు పాల్గొన్నారు.

## లేబర్ కోడ్ లను రద్దు చేయాలని ఏఎల్ఓ కార్యాలయం ముందు కార్మిక సంఘాల ధర్నా




**ఇల్లందుటౌన్, సూర్య( మేజర్ న్యూస్)-** కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సెప్టెంబర్ 23న దేశవ్యాప్తంగా బ్లాక్ డే పాటించాలని కార్మిక సంఘాలు ఇచ్చిన పిలుపుమేరకు సోమవారం ఇల్లెందు ఏఎల్ఓ కార్యాలయం ముందు కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి లేబర్ కోడ్ ప్రతులను దగ్ధం చేసారు. అనంతరం లేబర్ అధికారికి వినతి పత్రం అందజేశారు. ఐయఫ్‌టియు ఇల్లెందు ఏరియా కమిటి కార్యదర్శి నరాటి వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన ధర్నా కార్యక్రమంలో ఐఎఫ్టియు రాష్ట్ర నాయకులు గౌని నాగేశ్వరరావు,సీఐటీయు జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.ఏ నబి,ఏఐటి యుసి జిల్లా సహాయ కార్యదర్శి దేవరకొండ శంకర్,ఐఎఫ్టియు జిల్లా కార్యదర్శి ఎస్.కె యాకూబ్ షావలి,ఐఎన్ టియుసి జిల్లా నాయకులు బి.వెంకటనారాయణ మాట్లాడుతు కార్మీకవర్గం హక్కులను హరించేదుకు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం నలబై నాలుగు చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్ లను తీసుకువచ్చి అమలుకు పూనుకోవడం దుర్మార్గమని అన్నారు.కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్ లను తక్షణమే రద్దుచేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ ఆపాలని,కనీస వేతనం నెలకి రూ26వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.లేబర్ కోడ్ లను రద్దు చేసే వరకు ఐక్యంగా పోరాడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘాల నాయకులు కొప్పుల శ్రీనివాస్, బంధం నాగయ్య, పాయం వెంకన్న, మల్లెల వెంకటేశ్వర్లు తొగర, సామేలు,రామిశెట్టి నరసింహారావు, పల్లీ సుధాకర్, వీరోజు శేషయ్య, మోజెస్ బైరబొయిన సదానందం, వీరన్న, తదితరులు పాల్గొన్నారు.



## ఎఐటియుసి ఆధ్వర్యంలో నిరసన




**అశ్వారావుపేట సూర్య, (మేజర్‌న్యూస్)-** మండల కేంద్రం అశ్వారావుపేటలో సోమవారం ఎఐటియుసి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఎఐటియుసి దేశవ్యాప్త నిరసన పిలుపులో భాగంగా చేపట్టిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు సయ్యద్ సలీం మాట్లాడుతూ ఇప్పుడు కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం రైతు వ్యతిరేక ప్రభుత్వం అని గతంలో కార్మికులు పోరాడి సాధించిన 44 చట్టాలను 4 లేబర్ కోడులుగా విభజించి కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగా చేసిందన్నారు. ఆ జీవోలను రద్దు చేసి పాత చట్టాలను తీసుకు రావాలని డిమాండ్ చేశారు. అనంతరం జీవో కాగితాలను తగలబెట్టి నిరసన తెలిపారు. బిజెపి దుర్మార్గమైన పాలనను అంతమొందించటానికి కార్మికులందరూ ఏకం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి గన్నెన రామకృష్ణ, ఎఐటియుసి అధ్యక్షులు పఠాన్ జలాల్, ప్రధాన కార్యదర్శి దోమల అనిల్, వర్కింగ్ ప్రెసిడెంట్ సాయి విష్ణు సాయి, జక్కం బలరామకృష్ణ, జోసెఫ్ రాజు, విజయ్ కాంత్, సంజయ్ తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు విశ్వవిద్యాలయానికి పొట్టి శ్రీరాములు పేరే ఉంచాలి

### పేరు మార్పు నిర్ణయాన్ని రాష్ట్ర ప్రభుత్వం విరమించుకోవాలి



**అశ్వారావుపేట సూర్య, మేజర్‌న్యూస్)-** తెలుగు విశ్వవిద్యాలయం పొట్టి శ్రీరాములు పేరు యధా విధంగా ఉంచాలని అశ్వారావుపేట మండల ఆర్యవైశ్య నాయకులు సోమవారం నిరసన తెలిపారు. ఈ మేరకు స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో ఆర్యవైశ్య ప్రముఖులు తహశీల్దార్ కృష్ణప్రసాద్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ మేరకు వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమరజీవి పొట్ట శ్రీరాములు తెలుగు యూనివర్శిటీ పేరును మారుస్తూ నిర్ణయం ప్రకటించింది అట్టి నిర్ణయాన్ని ఆర్యవైశ్య సంఘం తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నామని కావున పేరు మార్పు నిర్ణయాన్ని ప్రభుత్వం పునరాలోచించి విరమించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల ఆర్యవైశ్య సంఘ అధ్యక్షులు శీమకుర్తి శ్రీనివాసరావు, కొణిజర్ల ఉమామహేశ్వరరావు, మాజీ ఎంపిపి జల్లిపల్లి శ్రీరామమూర్తి, సుబ్బారావు, సత్యనారాయణ, లోక్‌నాథ్ గుప్త, సత్యవరపు సంపూర్ణ, పుల్లారావు తదితరులు పాల్గొన్నారు.

## పైలా చంద్రక్క విప్లవ ఉద్య మాలకుస్ఫూర్తిదాయకం - జె. సీతారామయ్య



**ఇల్లందు టౌన్, సూర్య( మేజర్ న్యూస్ )-** సిపిఐ(ఎం.ఎల్)న్యూడెమోక్రసీ శ్రీకాకుళం జిల్లా సీనియర్ నాయకురాలు కామ్రేడ్ పైలా చంద్రక్క విప్లవ ఉద్యమాలకు ఎంతో స్ఫూర్తిదాయక మని శ్రీకాకుళం గిరిజన సాయుధ రైతాంగ పోరాటంలో రథసారథి గా పనిచేసిన భారత విప్లవ ఉద్యమ అగ్రనాయకులు పైలా వాసుదేవరావు జీవిత సహచరిగా సాయుధ పోరాటంలో పాల్గొన్న ధీరవనిత పైలా చంద్రమ్మని సిపిఐ(ఎం.ఎల్) న్యూడెమోక్రసీ ఖమ్మం. వరంగల్ జిల్లాల ఏరియా నాయకులు జె.సీతారామయ్య అన్నారు. 2020 సెప్టెంబర్ 23న కరోనా కారణంగా పైలా చంద్రమ్మ మర ణించారని, సోమవారం ఆమె వర్ధంతి సందర్భంగా బొర్రా వీరస్వామి స్మారక భవ నం వద్ద సిపిఐ(ఎం.ఎల్)న్యూడెమో క్రసీ ఆధ్వర్యంలో పైలా చంద్ర మ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా పార్టీ పట్టణ కార్య దర్శి కొండపల్లి శ్రీనివాసు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సీతారామయ్య ప్రసంగించారు. ఆడదిఅంటే అబల కాదని ఆకాశంలో సగంగా సాయుధ రైతాంగ పోరాటంలో సాయుధ దళాధిపతి గా తన పాత్రను పైలా చంద్రమ్మ పోషించి దేశంలోని మహిళలందరికీ వీరవనితగా స్ఫూర్తిదాయనిగా నిలిచిందన్నారు. ప్రభుత్వం పెట్టిన తప్పుడు కేసుల్లో ఇరికించి జైలుకు చంద్రమ్మ సుదీర్ఘ కాలం జైలుశిక్ష అనుభవించిందని మనోధైర్యాన్ని కోల్పోకుండా ప్రజల పై విశ్వాసంతో జైలుశిక్ష పూర్తి చేసిందని ఆయన అన్నారు. పీడిత తాడిత ప్రజా ఉద్యమాలకు పైలా చంద్రక్క స్ఫూర్తినిస్తుందని ఆమెకు విప్లవ జోహార్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు భూక్యా హరిజా, బయ్యా వరప్రసాద్,నాయకులు కౌన్సిలర్ రేల్ల నాగలక్ష్మి, కొమరం భీమ్,ఐఎఫ్ టియు నాయకులు బద్రు,మహేందర్, సాయి, జ్ఞానయ్య,లక్ష్మణ్, రాధమ్మ,చారి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు సాహిత్యాభిలాషను పెంచుకోవాలి

### సిటీ కళాశాల తెలుగు శాఖ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ జె.నీరజ.



**ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)-** స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తెలుగు శాఖ అసిస్టెంట్ ప్రొఫెసర్ పగిడిపల్లి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో విద్యార్థులకు కార్యక్రమం విస్తృతోపన్యాసం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ప్రధాన వక్తగా హాజరైన సిటీ కళాశాల తెలుగు శాఖ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ జె.నీరజ గురజాడ అప్పారావు- సాహిత్య రచనలు అనే అంశంపై విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ తెలుగు భాష , భావ, సాహిత్య ప్రక్రియల సంస్కరణకు , స్త్రీలు విద్యావంతులైన నాడే ఆధునిక ప్రపంచంలో మహిళా చరిత్రను పునర్లిఖిస్తుందని ప్రకటించిన దార్శనీకుడు, ప్రపంచ సాహిత్య అత్యుత్తమ రచనలలో కన్యాశుల్కం వెలకట్టలేని రచన చేసిన గురజాడ గొప్ప సంస్కరణ వాది అని, సాహిత్యం చదవడం ద్వారా ప్రపంచ జ్ఞానాన్ని పొందవచ్చునని విద్యార్థులు సాహిత్య అభిలాషను పెంచుకోవాలని విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో పగిడిపల్లి వెంకటేశ్వర్లు, టి ప్రభాకర్ రావు డాక్టర్ బి శ్రీదేవి ,డాక్టర్ వెంకటేశ్వరరావు,జి శేఖర్, టి రాజు, బి సరిత ఎం రాజు తదితరులు పాల్గొన్నారు.

# బదిలీపై వెళ్ళిన ఉపాధ్యాయులకు ఆత్మీయ సన్మానం



**ఆళ్ళపల్లి, సూర్య (మేజర్ న్యూస్) –** ఇటీవల జరిగిన సాధారణ బదిలీల్లో భాగంగా గిరిజన సంక్షేమ ఆశ్రమ ఉన్నత పాఠశాల మర్కోడు నుండి జిల్లాలోని వివిధ మండలాలకు బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు సోమవారం ఆశ్రమ పాఠశాల మర్కోడులో ఘనంగా బదిలీ వీడ్కోలు ఆత్మీయ సన్మాన మహోత్సవం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బదిలీ ఉపాధ్యాయులు మాట్లాడుతూ ఈ పాఠశాలలో వారు పనిచేసిన కాలంలో పాఠశాల అభివృద్ధికి విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి వారు చేసిన కృషిని అదేవిధంగా విద్యార్థులతో గల సత్సబంధాలను పెనవేసుకున్న అనుబంధం గుర్తు చేసుకోవడం జరిగింది. అదేవిధంగా విద్యార్థులు మంచిగా చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు తదుపరి పాఠశాల ప్రధానోపాధ్యాయులు కిషన్ గారు మాట్లాడుతూ బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులు నూతన పాఠశాలలో చక్కటి విధులు నిర్వహించి ఉపాధ్యాయ వృత్తికి వన్నె తేవాలని ఆకాంక్షిస్తూ వారందరికీ శుభాకాంక్షలు చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు బాబూలాల్, పాఠశాల పూర్వ ప్రధానోపాధ్యాయులు నాగేశ్వరావు, ఉపాధ్యాయులు ఎర్రయ్య, జోగ రాంబాబు, కొమరం రాంబాబు, జోగయ్య, వసంతరావు,వెంకన్న, రాంబాబు, పాఠశాల ఉపాధ్యాయులు నరేష్, రవీందర్, మోహన్ లక్ష్మీ, సోమేశ్వర రావు, బాలకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గ సమీక్ష సమావేశంలో ఇల్లందు పట్టణ సమస్యలు

### ఎమ్మెల్యే కోరం సూచనల మేరకు మంత్రికి విన్నవించిన మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి



**ఇల్లందు సూర్య (మేజర్‌న్యూస్)–** ఇల్లందు పట్టణంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాల అనంతరం సమీపంలోని బొజ్జాయిగూడెం ఎస్ ఎస్ ఫంక్షన్ హాల్లో జరిగిన ఇల్లందు నియోజకవర్గ స్థాయి అధికారుల సమీక్ష సమావేశం సోమవారం జరిగింది. ఈ సమావేశంలో ఎమ్మెల్యే కోరం కనకయ్య సూచనల మేరకు మున్సిపల్ చైర్మన్ దమ్మలపాటి వెంకటేశ్వరరావు పట్టణంలో నెలకొని ఉన్న అనేక సమస్యలను మంత్రి శ్రీనివాసరెడ్డి దృష్టికి తీసుకువెళ్లారు. ఇల్లందు పట్టణ ప్రజలను కలవర పెడుతున్న 76 జీవో కు సంబంధించి సుమారు 1700 మంది యజమానులు తమ ఇళ్లను క్రమబద్ధీకరించడం కోసం డబ్బులు చెల్లించినప్పటికీ రెవెన్యూశాఖఅధికారులు పట్టాలుఇవ్వడంలేదన్నారు. కాబట్టి ఈ విషయంలో మంత్రి రెవెన్యూ అధికారులకు సూచనలు ఇవ్వవలసిందిగా చైర్మన్ కోరారు. అదేవిధంగా అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను గురించి వివరిస్తూ ఇల్లందు మున్సిపాలిటీకి గత ప్రభుత్వం 240 డబుల్ బెడ్ రూమ్ గృహాలు మంజూరు చేసినప్పటికీ నేటి వరకు వాటి బేస్మెంట్ స్థాయి వరకే పూర్తయిందని వాటిని అధికారులు దృష్టి సారించి త్వరగాతిన పూర్తి చేసి పట్టణ ప్రజలకు అందజేయవలసిందిగా కోరారు. ఆర్ అండ్ ఆర్ కాలనీలోని గిరిజన భవన్ 2018 లో అప్పటి ఎమ్మెల్యే కోరం కనకయ్య ప్రారంభించిన నాటి నుండి నేటి వరకు తాళాలు కూడా తీయని పరిస్థితిలో ఉందని, కాబట్టి అధికారులు దృష్టి సారించి దాని ఉపయోగం లోకి తీసుకురావాలని మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. అదేవిధంగా గత కొన్ని సంవత్సరాల క్రితం పూర్తి అయిన రాజీవ్ గృహకల్ప గృహాలు శిథిలావస్థకు చేరాయని, అసాంఘిక కార్యక్రమాలకు అడ్డంగా మారాయని వెంటనే రాజీవ్ గృహకల్ప లోని గృహాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందించాలని మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. అదే విధంగా మున్సిపాలిటీ సేకరించిన భూమి అన్యాక్రాంతం కాకుండా కాపాడాలని,ఇల్లందు మున్సిపాలిటీ సుమారు 30 నుండి 40 ఎకరాల అన్యాక్రాంత భూమిని సేకరించామని తెలియజేశారు. సేకరించిన భూమి కబ్జాదారుల పాలు కాకుండా కాపాడాలని కోరారు. అదేవిధంగా ఇల్లందు మున్సిపాలిటీ పరిధిలో మిషన్ భగీరథ నీళ్లు ఇస్తున్నప్పటికీ కొన్ని కొన్ని వార్డులలో పైపులు మాత్రమే దర్శనమిస్తున్నాయని, నీళ్లు మాత్రం రావడం లేదని మంత్రి తెలియజేశారు. అదేవిధంగా 22 వ వార్డ్ వాటర్ ట్యాంకు కూడా పూర్తి కాలేదని, వాటిని వెంటనే పూర్తి చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. జెకె కాలనీ లో నూతనంగా ఏర్పాటుచేసిన లైబ్రేరినీ వెంటనే ప్రారంభించాలని కోరారు. అదేవిధంగా డి ఎం ఎఫ్ టి నిధులు విడుదల అయినప్పటికి పనులు నిదానంగా నడుస్తున్నాయని, వాటిని త్వరగా పూర్తి చేయాలని కోరారు.

# భూ ఖబ్జాదారుల భరతం పట్టండి

### భూములను స్వాధీనం చేసుకోండి

### సమీక్ష సమావేశంలో మంత్రి పొంగిలేటి ఆదేశాలు



**ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్)–** ఇల్లందు నియోజకవర్గంలో ప్రభుత్వ భూములను ఖబ్జా చేసి దర్జాగా అనుభవించే వాళ్ళ భరతం పట్టి అట్టి భూములను స్వాధీనం చేసుకోవాలని రాష్ట్ర రెవెన్యూ శాఖ మాత్యులు పొంగులేటి సుధాకర్ రెడ్డి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. సోమవారం నాడు బోజ్జాయిగూడెం ఎస్ ఎస్ ఫంక్షన్ హాల్ లో జరిగిన అధికారుల సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. నాళాలు, చెరువు శిఖం భూములు, ప్రభుత్వ భూములు అన్యాక్రాంతంగా ఆక్రమించుకున్న ఆరోపణలు ప్రభుత్వ దృష్టికి వచ్చాయని అన్నారు. గుండాల–పినపాక మండలాల మధ్య బిటి రోడ్డు ను పూర్తి చేసి గిరిజన ప్రజలకు రవాణా సౌకర్యం కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అదేవిధంగా ప్రభుత్వ డాక్టర్లు ఆసుపత్రులు ఉండే ప్రాంతంలోనే నివాసాలను ఏర్పాటు చేసుకొని ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. ఇటీవల వచ్చిన వరదల కారణంగా నష్టపోయిన ప్రజల వివరాలను సేకరించి ప్రభుత్వానికి తెలియజేయాలని, అదేవిధంగా వరద కారణంగా ధ్వంసమైన రోడ్లు, కాలువల ను ఎస్టిమేట్ చేసి వెంటనే పనులను ప్రారంభించాలని ఆదేశించారు. రూరల్ వాటర్ స్కీమ్ అధికారులు మిషన్ భగీరథ ద్వారా ప్రతి ఇంటికి నీళ్లు అంతే విధంగా ఏర్పాట్లు చేయాలని అన్నారు. అదేవిధంగా జిల్లాలోని కొన్ని ప్రభుత్వ ఆసుపత్రులలో ఏర్పాటుచేసిన డయాలసిస్ సెంటర్లను రోగులకు అందుబాటులో ఉంచాలని, ఏమైనా ఇబ్బందులు ఎదురైతే వెంటనే సంబంధిత అధికారులకు చెప్పాలని సూచించారు.

# పోరాటాల ద్వారానే హక్కుల సాధన

### ఏఐటియుసి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి దేవరకొండ శంకర్



**ఇల్లందు టౌన్,సూర్య (మేజర్ న్యూస్)–** సింగరేణిలో కాంట్రాక్టు కార్మికులు సమస్యలు పరిష్కారానికి,హక్కులు సాధించుకోవడానికి పోరాటాల ద్వారానే సాధ్యమవుతుందని, గతంలో బ్యాంకు వేతనాలు కానీ, సీఎం పిఎఫ్ అమలు ,కనీస వేతనాలు, చట్టబద్ధ బోనస్, నేడు లాభాల్లో వాటా అలానే సాధ్యమైందని సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ కొత్తగూడెం జిల్లా కార్యదర్శి దేవరకొండ శంకర్ అన్నారు. సోమవారం సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత అనేక సంవత్సరాలుగా సింగరేణిలో చేసిన పోరాటాల ఫలితంగా దశలవారీగా అనేక హక్కులను సాధించుకోవడం జరిగిందని,నేడు గుర్తింపు సంఘం–ఏఐటీయూసీ కృషితో పర్మినెంట్ కార్మికులతో పాటుగా కాంట్రాక్టు కార్మికులకు లాభాల్లో వాటా క్రింద ఒక్కొక్కరికి రూ 5000లు చొప్పున దసరా పండగ సందర్భంగా చెల్లించనున్నట్లు తెలిపారు. ఇది కాంట్రాక్ట్ కార్మికుల విజయకేతనం అని అన్నారు. భవిష్యత్తులో వేతనాలు పెంచుకోవడానికి,కుటుంబ సభ్యులందరికీ ఉచిత వైద్యం, చేస్తున్న పని ఆధారంగా కేటగిరి ఆధారంగా వేతనాలు పొందడానికి తదితర సమస్యల సాధనకై భవిష్యత్తు ఉద్యమాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు రవిశంకర్, మోహన్, షరత్, విజయ, సుమన్, సర్వయ్య, షేశమ్మ, సరోజిని తదితరులు పాల్గొన్నారు.

# తిరుపతి లడ్డు మహా ప్రసాదాన్ని అప్రతిష్టపాలు చేశారు

### బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరిన తెదేపా నాయకులు



**జూలూరుపాడు, సూర్య (మేజర్ న్యూస్) –** తిరుమల తిరుపతి లడ్డు మహాప్రసాదాన్ని గత పాలకులు అప్రతిష్టపాలు చేశారని తెలుగుదేశం పార్టీ నాయకులు అన్నారు. మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో తెలుగుదేశం పార్టీ నాయకులు తాళ్లూరి అప్పారావు మాట్లాడుతూ తిరుమల వెంకటేశ్వర స్వామి వారికి నైవేద్యంగా లడ్డు ను ఆగస్టు 2,1715 సంవత్సరం నుండి అందివ్వడం సాంప్రదాయంగా వస్తుందన్నారు. వెంకటేశ్వర స్వామి దర్శన అనంతరం భక్తులకు లడ్డూను ప్రసాదంగా ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. దేశ నలుమూలల తిరుపతి లడ్డుకు విశిష్ట ప్రాముఖ్యత కలిగి ఉందన్నారు. అంతటి విశిష్టతగల లడ్డు ప్రసాదం గత పాలకుల నిర్లక్ష్య వైఖరికి తిరుపతి లడ్డు ప్రసాద ఔన్నత్యం దెబ్బతిన్నదని అన్నారు. తిరుమల తిరుపతి పాలకవర్గం పర్సంటేజీలకు కక్కుర్తి పడి నాసిరకమైన నెయ్యి, జంతువుల కొవ్వు పదార్థాలను లడ్డు ప్రసాదం తయారీకి ఉపయోగించిందన్నారు. దీంతో కలియుగ దైవం వెంకటేశ్వర స్వామిని కొలిచి ఆలయానికి వచ్చే భక్తులు మనోభావాలు దెబ్బతిన్నాయన్నారు. ఇంతటి ఘోరానికి ఒడిగట్టిన బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని తెలుగుదేశం పార్టీ నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ జిల్లా నాయకులు అరెం రామయ్య, తుమ్మలపల్లి వెంకటేశ్వర్లు, వడ్డే వెంకటనారాయణ,పెంటికల వీరబాబు, రోకటి నరసింహారావు, రమేష్, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

# బొమ్మనపల్లి పాఠశాల సందర్శించిన జిల్లా విద్యాశాఖ అధికారి



**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–** మండలంలోని బొమ్మనపల్లి జిల్లా ప్రజా పరిషత్ పాఠశాలలో జిల్లా విద్యాశాఖ అధికారి. వెంకటేశ్వర్లు సోమవారం సందర్శించినట్లు తెలిపారు. పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల గురించి అడిగి తెలుసుకున్నారు. పదవ తరగతిలో ఉత్తీర్ణత సాధించాలని విద్యార్థులకు సూచించారు. క్రమశిక్షణతో విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదివితేనే ఉత్తమ ఫలితాలు సాధిస్తారని విద్యార్థులకు సూచించారు. విద్యార్థులు 100% హాజరయ్యే విధంగా ఉపాధ్యాయులు చర్యలు తీసుకోవాలన్నారు. ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలని ఆదేశించారు. లేనియెడల చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## ఈ నెల 29న పిఎల్ఆర్ బోనస్‌పై స్టాండర్డైజేషన్ సమావేశం

### సింగరేణి కోల్‌మైన్ కార్మిక సంఘ్ అధ్యక్షులు సత్తయ్య

**కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్‌న్యూస్) –** బొగ్గుగని కార్మికులకు దీపావళి బోనస్‌లకు సంబంధించి ఈ నెల 29న పిఎల్ఆర్ స్టాండర్డైజేషన్ సమావేశం జరుగుతుందని సింగరేణి కోల్‌మైన్ కార్మిక సంఘ్ అధ్యక్షులు యాదగిరి సత్తయ్య సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశం ఢిల్లీలో కోలిండియా కార్యాలయంలో నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. బొగ్గు గని కార్మికులకు గత ఏడాది దీపావళి బోనస్‌గా రూ.85,500/–లు చెల్లించడం జరిగిందని, ఈ ఏడాది మరింత పెరిగే అవకాశముందని అందుకు ఆశాజనకంగా ఉందని తెలిపారు. ఈ సమావేశంలో ఎబికెఎంఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి సుధీర్‌గురిడే, మంజ్రుల్ అక్యుఅన్సారీతో పాటు తాను పాల్గొననున్నట్లు తెలిపారు.

## పొట్టిశ్రీరాములు పేరును మార్చలనుకోవడం హేయమైన చర్య..

### మాజీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ దారా మల్లికార్జునరావు.



**దమ్మపేట, సూర్య (మేజర్‌న్యూస్) –** హైదరాబాదులో ఉన్న పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీ పేరును మారచ్చాలానుకోవడం హేయమైన చర్య అని ఆర్యవైశ్య మాజీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ దారా మల్లికార్జునరావు అన్నారు. పొట్టి శ్రీరాములు లాంటి మహనీయులు దేశం కోసం ప్రాణాలను అర్పించారన్నారు. అటువంటి త్యాగధనుడు పొట్టి శ్రీరాములు పేరును మార్చి సూరవరం ప్రతాపరెడ్డి పేరును పెట్టాలనుకువడం తెలుగువారి ఆత్మ గౌరవాన్ని కించపరచడమేని ఆవేదన వ్యక్తం చెశారు. ఈ క్రమంలోనే ప్రభుత్వం నిర్ణయాన్ని మార్చొకొక పొతే ఆర్యవైస్యుల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మండల అధ్యక్షులు పసుమర్తి రామభద్రం, దారా కిషోర్, దారా ప్రసాద్, కక్కిరాల రామకృష్ణ, దారా మాధవరావు, తదితరులు పాల్గొన్నారు.

## ఆటో వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా మహేష్ ఎంపిక



జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) – మండల కేంద్రానికి చెందిన పత్తిపాటి మహేష్ ను ఆటో వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా ఎన్నుకున్నారు. ఆదివారం కొత్తగూడెం జిల్లా కేంద్రంలో జరిగిన మూడవ రాష్ట్ర మహాసభల్లో మహేష్ ను ఎంపిక చేశారు. ఎంపికైన సందర్భంగా మహేష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అపరాధ రుసుము, పన్నుల పేరుతో ఆటో డ్రైవర్ల జేబులు గుల్ల చేస్తుందని,పెట్రోల్, డీజిల్ ధరలు విపరీతంగా పెంచి కార్మికులు పై భారం మోపుతున్నారని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల తీరును దుయ్యబట్టారు. వివిధ వస్తువులపై జీఎస్టీ విధిస్తున్న ప్రభుత్వం,పెట్రోల్ డీజిల్ ను జీఎస్టీ పరిధిలోకి ఎందుకు తేవడం లేదని ప్రశ్నించారు.రాష్ట్ర ప్రభుత్వం పెట్రోల్ డీజిల్ లను జిఎస్టి పరిధిలోకి తీసుకువస్తే ఆటో, క్యాబ్ ప్రైవేట్ డ్రైవర్లకు ఊరట లభిస్తుందన్నారు.ఆటో కార్మికుల సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహాలక్ష్మి పథకంతో నష్టపోయిన ఆటో క్యాబ్ కార్మికులకు ప్రతి నెల రూ 12 వేల ఆర్థిక సహాయాన్ని అందించాలని, ప్రమాద బీమా సౌకర్యం కల్పించి భీమాను 10 లక్షలకు పెంచాలని కోరారు. ఆటో వర్కర్స్ యూనియన్ రాష్ట్ర సభ్యునిగా తనను ఎంపిక చేసిన రాష్ట్ర కార్యవర్గ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

## గ్రామస్థాయిలో పార్టీని బలోపేతం చేయడమే లక్ష్యం

### సిపిఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య



**పినపాక, సూర్య (మేజర్ న్యూస్)–** గ్రామస్థాయిలో సిపిఎం పార్టీని బలోపేతం చేయడమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త నడుం బిగించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య పిలుపునిచ్చారు. సోమవారం పినపాక మండలం జానంపేట గ్రామంలో జరిగిన సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ముందుగా పార్టీ జెండాను ఆవిష్కరించారు. పార్టీ ఆల్ ఇండియా కార్యదర్శి సీతారాం ఏచూరి నివాళులర్పించి మౌనం పాటించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజా పోరాటాల లక్ష్యంగా సిపిఎం పార్టీ పనిచేస్తుందని తెలియజేశారు. సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పోడు భూములకు పోరాటాలు చేసి పట్టాలు సాధించామని తెలిపారు. గ్రామ గ్రామాన శాఖాసభల సందర్భంగా పార్టీ బలోపేతానికి తీసుకోవలసిన కార్యాచరణ వివరించారు. ఎర్రజెండా కార్మిక కర్షక వర్గానికి అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు దుబ్బా గోవర్ధన్, మడివి రమేష్, నట్టి శంకరయ్య , తదితరులు పాల్గొన్నారు.

## లాభాలను ప్రక్కదారి పట్టిస్తున్న యజమాన్యం

### సమర్థిస్తున్న ఏఐటియుసి నాయకత్వం

### సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంద నరసింహారావు



**కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్‌న్యూస్) –** సింగరేణిలో 2023–24 సంవత్సరానికి గాను వచ్చిన లాభాలను యాజమాన్యం ప్రక్కదారి పట్టిసుందని, దాన్ని ఏఐటియుసి నాయకత్వం సమర్పించడం కార్మికులను మోసం చేయడమేనని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంద నరసింహారావు పేర్కొన్నారు. లాభాలు రూ.4701 కోట్లు కాగా దానిని మసిబూసి మారేడు కాయ చేయటానికి రాష్ట్ర ప్రభుత్వము మరియు సింగరేణి యాజమాన్యం కంపెనీ అవసరాలరీత్యా పెట్టుబడుల కోసమని రు. 2289 కోట్ల పక్కకు పెట్టి మిగతా వాటిపై మాత్రమే 33% కార్మికులకు లాభాలు వాటా ప్రకటించటం సరైంది కాదన్నారు. నికర లాభాన్ని స్థూల లాభంగా ఏఐటీయుసీ నాయకులు చెప్పటం వారి అవివేకానికి నిదర్శనమని ఆయన పేర్కొన్నారు గత అనేక సంవత్సరాలుగా నికర లాభంపై కార్మికులకు లాభాల వాటా ప్రకటిస్తుంటే ఈ సంవత్సరం ప్రతి కార్మికుడికి గత సంవత్సరం వచ్చిన లాభాల కంటే రెండు రెట్లు అధికంగా వచ్చేదని దానిని తగ్గించడానికి చేసిన కుట్రనే ఈ లాభాలను పక్కదారి పట్టించడం తప్ప మరొకటి కాదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ యజమాన్యానికి ఏఐటీయుసీ నాయకత్వం ఇలా అంటగాగటం సరైనది కాదని కార్మికులు అన్ని విషయాలను గమనిస్తున్నారని గతంలో కంటే కార్మికులు వివేకులని అన్ని అంశాలను పరిగనిలోకి తీసుకుంటున్నారని ఆయన పేర్కొన్నారు. ఇప్పటికైనా వాస్తవాలు తెలియజేసి కంపెనీ పై ఒత్తిడి తీసుకొచ్చి 4701 నికర లాభం పై 33% కార్మికులకు ఇప్పించాల్సిన బాధ్యత గెలిచిన సందర్భంగా ఉన్నదని ఆయన పేర్కొన్నారు. గత ప్రభుత్వము సింగరేణిని అన్ని విధాల ఆర్థికంగా నష్టం చేసిన విధానాలని ఇప్పుటి ప్రభుత్వం కూడా అదేవిధంగా కొనసాగిస్తే కంపెనీ డబ్బును ఇష్టారాజ్యంగా వాడుకుంటే దానికి సింగరేణి యాజమాన్యం వత్తాసు పలికితే సింగరేణి పరిస్థితి అగమ్య గోచరంగా మారుతుందని కావున కార్మికులందరూ మెలకువతో కంపెనీని కాపాడుకోవడం కొరకు సమయాత్తం కావలసిన అవసరమున్నదని ఆయన పేర్కొన్నారు.

## పరిసరాలు ఆహ్లాదంగా వుంటే ఆరోగ్యం మీ సొంతం అవుతుంది

### మున్సిపల్ కమిషనర్ శేషాంజన్ స్వామి




**చుంచుపల్లి, సూర్య (మేజర్‌న్యూస్) –** ఈ నెల 15 నుండి అక్టోబర్ 2 వరకు గాంధీ జయంతిని పురస్కరించుకొని స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమంలో భాగంగా సోమవారం బాబుకాంప్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో రీ సైకిలింగ్ కార్యక్రమము పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు బూరుగు నీరజ అద్యక్షతన జరిపారు. కొత్తగూడెం మున్సిపల్ కమిషనర్ శేషాంజన్ స్వామి ముఖ్య అతిథిగా పాల్గొని తడి, పొడి చెత్తలపై పిల్లలకు అవగాహన కల్పించారు. ఇంటిలోపల, బయట పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలనీ సూచించారు. పరిసరాలు ఆహ్లాదంగా వుంటే ఆరోగ్యం ఆనందంగా వుంటుందని ఆరోగ్యమే మహాభాగ్యమన్నారు. పాఠశాల విద్యార్థులు వారి తల్లిదండ్రులు సహకారంతో ఇండ్ల నుండి తెచ్చిన వ్యర్థ పుస్తకాలను, ప్లాస్టిక్‌బాటిల్స్‌ను శ్రీ ఫౌండేషన్, ఐటీసి వావ్ ప్రతినిధి సభ్యులైన అయిన పి.రవికి అందచేశారు. పిల్లలకు స్టేషనరీ వస్తువులు సర్టిఫికెట్‌లు ప్రతిఫలంగా మున్సిపల్ కమిషనర్, ప్రధాన ఉపాధ్యాయురాలు నీరజ ప్రారంభించారు. స్వచ్ఛతసేవకు గానూ ఉపాధ్యాయుడు చందర్‌రావుకు కమిషనర్ అభినందన. బాబుక్యాంప్ ఉన్నత పాఠశాలలో ప్రతీరోజూ స్వచ్ఛత కార్యక్రమాన్ని నిర్వహిస్తూ పాఠశాలలో పరిసరాలు క్లీన్ అండ్ గ్రీన్ ఉంచటానికి తనవంతుగా విశేష కృషి చేస్తూ విద్యార్థులను చైతన్యము చేస్తున్న భౌతిక శాస్త్ర ఉపాధ్యాయుడు చందర్‌రావును మున్సిపల్ కమిషనర్ శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు షేక్ దస్తగిరి, చందర్‌రావు, సునందిని, రమాదేవి, మున్సిపల్ శానిటరీ ఇన్స్పెక్టర్ అశోక్ చౌహాన్‌లు పాల్గొన్నారు.

## గోదావరి జలాలను ఇల్లందు నియోజకవర్గానికి తరలించాలి

### మంత్రి పొంగులేటి కి వినతిపత్రం సమర్పించిన ఇల్లందు అఖిలపక్ష నాయకులు

ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్)–గోదావరి జిల్లాలను ఇల్లందు నియోజకవర్గానికి తరలించి రైతాంగాన్ని ఆదుకోవాలని సిపిఐ, సిపిఐ ఎం, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్, టిడిపి, కాంగ్రెస్, న్యూడెమోక్రసీ నాయకులు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని కోరారు. నియోజకవర్గ సాగు ఏజెన్సీ తలాపున ప్రవహించే గోదావరి నదీ జలాలు ఏజెన్సీ ప్రాంత సాగునీటి అవసరాలకు ప్రాధాన్యత ఇవ్వాలని దానివల్ల భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సస్య శ్యామలమవుతుందని, గత పాలకుల చేసిన డిజైన్ మార్పుల వల్ల ఇల్లెందు నియోజకవర్గానికి ఏజెన్సీ ప్రాంతానికి చుక్క సాగు నీరు వచ్చే పరిస్థితి లేదని, ఏజెన్సీ రైతాంగం ఏం పాపం చేశారని పాలకులు వివక్షత చూపిస్తున్నారని మంత్రిని వారు ప్రశ్నించారు.గోదావరి నది జలాలపై నిర్మించే దుమ్ముగూడెం ప్రాజెక్టును స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వం 2005సం "లో ఇందిరా సాగర్ రాజీవ్ సాగర్ పేరుతో శంకుస్థాపన చేసి శ్రీకారంచుట్టారు. మరలమాజీ ముఖ్యమంత్రి కేసిఆర్ దానిని సీతారాం ప్రాజెక్టుగా నామకరణం చేసి రోళ్లపాడు చెరువు వద్ద శంకుస్థాపన చేసారు. మొదట ఈ ప్రాజెక్టు ద్వారా ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని ప్రతి ఎకరానికి సాగునీరుఅందించాలనే సంకల్పంతో ప్రారంభించారు కాని పాలకులు స్వార్థపూరిత ఆలోచనలతో ప్రాజెక్టు డిజైన్లను మార్పులు చేస్తూ ఏజెన్సీ ప్రాంతానికి చుక్క నీరు రాకుండా చేస్తున్నారు. ప్రస్తుతం ఇప్పుడు ఉన్న డిజైన్ వల్ల మొదటి దశలో ఉమ్మడి ఖమ్మం వరంగల్ జిల్లాల పరిధిలోని 26 మండలాలకునీరు అందిస్తాముఅని తర్వాత దశలో మిగతా ప్రాంతాలకు వర్తింప చేస్తామని టెండర్లు పిలిచి పనులు ప్రారంభించారుకాని 26 మండలాలలో 16 మండలాలు ఏజెన్సీ ప్రాంతానివి అయి నప్పటికీ మైదాన ప్రాంత 10 మండలాల ఆయకట్టులో సగం కూడా ఉండదు. సీతారాం ప్రాజెక్టు కింద పేర్కొన్న ఆయకట్టులో మూడింట రెండువంతులు పాత ఆయకట్ట స్థితికరణకే కెటాయించారు. మొత్తం 674,387 ఎకరాల సాగు ప్రతిపాదనతో డిజైన్ చేసిన ఈ ప్రాజెక్టు ఆయకట్టలో4,60,000ఎకరాలు ప్రస్తుత ఖమ్మం జిల్లా పరిధిలోనివే, మిగత 3,24,387 ఎకరాలు పాత ఆయకట్ట స్టిరీకరణ కోసమే డిజైన్ చేశారు క్రమక్రమంగా మారుతూ వస్తున్న డిజైన్లపై అనేక అభ్యంతరాలు వ్యక్తం అవుతున్నప్పటికీ పాలకులు ఏమి పట్టించుకోకుండాతాఫిగా పనులు నడిపిస్తూ ఏజెన్సీప్రాంత రైతులకు తీరని ద్రోహం చేస్తున్నారు .ఏజెన్సీ తలాపున ప్రవహించే గోదావరి నది జలాల పైనిర్మించే సీతారాం ప్రాజెక్టు కాలువలవల్ల పంప్ హౌసులు. సంపుల వల్ల ఏజెన్సీ ప్రాంత రైతాంగం భూములును నష్టపోతున్నారు. సాగునీటి ప్రయోజనం అనువంత కూడా పొందలేక పోతున్నారు చట్టాలు ప్రాజెక్టుల కింద నష్టపోతున్న వారిని ప్రథమ లబ్ధిదారులుగా గుర్తించాలని చెబుతున్నాపాల కులుదానిని పెడచెవిన పెడుతున్నారు. గోదావరినది జాలాలను కృష్ణానది ఆయకట్ట గ్యారెంటీ కోసం తీసుకెళ్లడం కంటేముందు. ఇల్లందు నియోజకవర్గప్రాంతనికి సాగునీరు అవసరాలు తీర్చాలని ఆ తరువాతే బయటి ప్రాంతాలకి తీసుకెళ్లాలని ఏజెన్సీ రైతాంగం ప్రతిఘటిస్తుంది ఇకనైనా ప్రజా ప్రతినిధులు నోరు విప్పాలని ముందుగా జిల్లా మంత్రివర్యులకు ఎమ్మెల్యేలకు ఏజెన్సీ ప్రాంత సాగునీరుసాధనకోసం గోదావరిజలాలసాదనకమిటిద్వారా వినతి పత్రాలు అందజేసే కార్యక్రమంలో అఖిలపక్ష బృందం వినతి పత్రం అందజేసి విషయాన్ని వివరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఇల్లందు మాజీ శాసనసభ్యులు సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర నాయకులు గుమ్మడి నరసయ్య సిపిఐ సిపిఐఎం అనుబంధ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏపూరి బ్రహ్మంసిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎస్ ఏ . నబీ సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు రాంసింగ్ ఇల్లెందు ఏరియా టిడిపి నాయకులు నూతల పాటి వెంకటేశ్వర్లుఇల్లందు పట్టణ కార్యదర్శి బంధం నాగయ్య, ఆలేటి కిరణ్ దేవరకొండ శంకర్ బొప్పిశెట్టి సత్యనారాయణ వడ్లకొండ శ్రీను సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ నాయకులు నాయిని రాజు, బుర్ర వెంకన్న శ్రీరామ్ కోటయ్య, రేస్ బోస్ పట్టణ కార్యదర్శి యాకుబ్ షావలి తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
మంగళవారం 24, సెప్టెంబర్ 2024

# కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడులను రద్దు చేయాలి. జేఏసీ

**టేకులపల్లి, సూర్య (మేజర్‌న్యూస్) –** కేంద్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన నాలుగు లేబర్ కోడులను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ,కార్మిక సంఘాల జేఏసీ పిలుపులో భాగంగా టేకులపల్లి తహసిల్దార్ కార్యాలయం ముందు జేఏసీ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ నాలుగు లేబర్ కోడ్‌ల ప్రతులను దగ్ధం చేయటం జరిగిందని సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా కార్మిక సంఘాల జేఏసీ నాయకులు డి ప్రసాద్ ,గుగులోతు రామచందర్, కడుదుల వీరన్న,జరుపుల సుందర్ మాట్లాడారు.కేంద్ర ప్రభుత్వం కార్మిక వర్గం కొట్లాడి సాధించుకున్న చట్టాలను పార్లమెంటులో తన బలాన్ని ఉపయోగించి, కలం పోటుతో రద్దుచేసి ,కార్పోరేట్ల. బడా పెట్టుబడిదారుల మెప్పుకోసం కార్మిక వ్యతిరేక నాలుగు కోడ్‌లను తీసుకువచ్చిందని అన్నారు. ఈ సందర్భంగా బ్లాక్ డే నిర్వహించాలని రాష్ట్ర జేఏసీ పిలుపుమేరకు ప్రజలను దగ్ధం చేయటం జరిగిందన్నారు. లేబర్‌కోడ్‌లు వచ్చి నేటికీ నాలుగేళ్ల అవుతుందన్నారు. దేశంలో అనేక రాష్ట్రాలు కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను అమలు చేయడం లేదని బిజెపి పాలిత ప్రాంతా రాష్ట్రాలలో అమలు అవుతున్నాయని అన్నారు. కార్మిక వర్గం రాష్ట్రంలో నాలుగు లేబర్ కోడ్‌లు



నిలుపుదల చేయాలని సమరశీల పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. కార్మిక సంఘాల జేఏసి ఇచ్చే పిలుపులో సంఘటిత,అసంఘటిత రంగ కార్మిక వర్గం ఉద్యమించి ఆ చట్టాలను వెనక్కి కొట్టాలని పిలుపునిచ్చారు. రైతాంగ పోరాట స్ఫూర్తితో కార్మిక వర్గం ఉద్యమించాలని పిలుపునిచ్చారు .తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో నాలుగు లేబర్ కోడ్ లను వ్యతిరేకిస్తూ తీర్మానం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రగశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల కార్యదర్శి సిరికొండ నాగేశ్వరరావు, కత్తుల ఎర్రయ్య, తావూరియా, జనకాప్రసాద్, బోడమంచా, మదార్, తదితరులు పాల్గొన్నారు.

# కొత్తగూడెంలో డాక్టర్ విజయేందర్ విగ్రహాన్ని ప్రతిష్టించుకోవాలి

### లయన్స్ క్లబ్ ఆఫ్ కొత్తగూడెం అధ్యక్షులు షేక్ దస్తగిరి

**కొత్తగూడెం అర్బన్, సూర్య (మేజర్‌న్యూస్) –** కొత్తగూడెంలో డాక్టర్ విజేయేందర్ విగ్రహాన్ని ప్రతిష్టించుకోవాలని లయన్స్ క్లబ్ ఆఫ్ కొత్తగూడెం అధ్యక్షులు షేక్ దస్తగిరి అన్నారు. సోమవారం కొత్తగూడెం క్లబ్‌లో జరిగిన డాక్టరు విజయేందర్‌రావు సంతాపసభలో షేక్ దస్తగిరి పాల్గొని మాట్లాడుతూ వారి మృతి పట్ల లయన్స్ క్లబ్ తరుఫున సంతాపాన్ని సానుభూతిని తెలిపారు. డాక్టరు విజయేందర్‌రావు విద్యా, వైద్య రంగాల్లోనే కాకుండా రోటరిక్లబ్ ద్వారా అనేక విశిష్ఠ సేవలు ఈ ప్రాంత ప్రజలకు అందించారనీ వారి సేవలు కొత్తగూడెంలో చిరస్మరణీయంగా వుండాలంటే భవిష్యత్ తరాల వారికి కూడా చరిత్ర తెలియాలంటే డాక్టర్ విజేందర్ విగ్రహాన్ని ఏర్పాటు చేసుకోవాలని అది స్థానిక ఎంఎల్ఏ కూనంనేని సాంబశివరావు ఆధ్వర్యంలో జరగాలని ఎంఎల్ఏను కోరారు. ఆ దిశలో లయన్స్ క్లబ్ తరుఫున సహకారం వుంటుందన్నారు. అనంతరం లయన్స్ క్లబ్ కార్యదర్శి లగడపాటి రమేష్ మాట్లాడుతూ డాక్టరు తన వృత్తిని నిర్వర్తిస్తునే విద్యావేత్తగా



వుండి పాఠశాలల్లో సమాజము లో అనేక సేవలు చేశారని.. మానవతమూర్తిగా కొనియాడారు. వైద్య వృత్తిలోనే కాకుండా సామాజిక సేవలో రోటరీ క్లబ్ గవర్నర్ స్థాయికి ఎదిగి మారుమూల ఏజెన్సీ ప్రాంతాల్లో మౌలిక సౌకర్యాలు కల్పించడం, లింబ్ సెంటర్ ద్వారా ఎంతోమంది దివ్యాంగులకు ట్రై సైకిల్స్ వీల్ చైర్స్, కృత్రిమ అవయవాలు ఏర్పాటు చేసిన ఘనత డాక్టర్ విజయేందర్‌కి దక్కుతుందన్నారు.

# ఓబి కార్మికులకు లాభాల బోనస్ ఇవ్వాలి

**టేకులపల్లి, సూర్య (మేజర్‌న్యూస్) –** ఉపరితల పరిధిలో గల ఓబీలో విధులు నిర్వహిస్తున్న హెల్పర్స్, సూపర్వైజర్స్, వాల్వో డ్రైవర్, ఆపరేటర్స్, బ్లాస్టింగ్ ఇంకా తదితర విభాగాలలో విధులు నిర్వహిస్తున్న కార్మికులకు సింగరేణి లాభాలలో బోనస్ వర్తింపచేయాలని సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఐఎఫ్టియు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తోడేటి నాగేశ్వరరావు, ఐఎఫ్టియు రాష్ట్ర నాయకులు డి.ప్రసాద్‌లు ప్రభుత్వాన్ని సోమవారము డిమాండ్ చేశారు. కోయగూడెం ఎల్ఎస్ఎన్ ఓబిలో బ్లాస్టింగ్ కార్మికులతో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ సింగరేణి ఓబిలలో మట్టి, బొగ్గుతీత పనులను నిర్వహిస్తూ ఉత్పత్తిలో భాగమైన ఓబి కార్మికులకు కూడా లాభాలలో వాటా వర్తింపచేయాలన్నారు. సింగరేణి లాభాలు సాధించడంలో ఓబీ కార్మికుల పాత్ర వెలకట్టలేనిదన్నారు. కావున ప్రభుత్వము సింగరేణి



యాజమాన్యం ఆలోచించి ఓబి కార్మికులకు కూడా బోనస్ వచ్చే విధంగా నిర్ణయించాలని విజ్ఞప్తి చేశారు. లేనిఎడల సింగరేణి వ్యాప్తంగా ఓబి కార్మికులతో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో లక్ష్మయ్య, శ్రీను, వీరన్న, వాల్యా, మాన్సింగ్, రత్నాచారి, ఆదినారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# షరతలు లేకుండా రెండు లక్షలు రుణమాఫీ చేయాలి..

### ఏఐపికేఎస్ జిల్లా కార్యదర్శి కిషోర్..

**దమ్మపేట సూర్య (మేజర్ న్యూస్ ) –** ఎటువంటి షరతులు లేకుండా అర్హులైన రైతులందరికీ రెండు లక్షల రూపాయలు రుణమాఫీ చేయాలని ఏఐపీకేఎస్ జిల్లా కార్యదర్శి కల్లూరు కిషోర్ డిమాండ్ చేశారు. మండల అఖిలభారత ప్రగతిశీల రైతు సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో ఉప తాసిల్దార్ కు మెమోరాండం సమర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి కిషోర్,మస్ లైన్ జిల్లా కార్యవర్గ సభ్యులు అమర్లపూడి రాము లు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటుకు ముందు ఎన్నికలు హామీలను అమలు చేసి అర్హులైన రైతులందరికీ రూ 2 లక్షల రుణ మాఫీ చేసి రైతు భరోసా రైతు




భీమా, పథకాలను అమలు చేసి కొత్త రుణాలను ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ధరణి సమస్యలను పరిష్కరించి 2006 అటవీ హక్కుల చట్టం ప్రకారం పోడు భూముల పట్టాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐ పి కేఎస్ మండల కార్యదర్శి పండూరి వీరబాబు, కురసం ముత్యాలరావు,వాడే గిరి,కేసరి వెంకటేష్,ఉప్పునూరి వెంకటేశ్వరరావు, జుంజునూరి ముక్తేశ్వరి, నాగరాజు, గంగాధర నాగమణి, రొక్కాల అనిల్,తదితరులు పాల్గొన్నారు.

# చెన్నమ్మ మృతదేహానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే పాయం



**అశ్వాపురం, సూర్య (మేజర్‌న్యూస్) –** మండలపరిధిలోని మొండికుంట గ్రామానికి చెందిన జడ్పీ, చెన్నమ్మ (85) కొన్ని రోజుల నుండి అనారోగ్యంతో బాధపడుతూ సోమవారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ఆమె మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలియచేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# చెన్నమ్మకు శ్రద్ధాంజలి ఘటించిన బిఆర్ఎస్ సీనియర్ నాయకులు



**అశ్వాపురం, సూర్య (మేజర్‌న్యూస్) –** మండలంలోని మొండికుంట గ్రామానికి చెందిన జెట్టి చెన్నమ్మ గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ సోమవారం ఉదయం స్వర్గస్తులైనారు. ఈ సందర్భంగా బి.ఆర్.ఎస్ పార్టీ మండలనాయకులు ఆమె మృతదేహానికి శ్రద్ధాంజలి ఘటించి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కొల్లు మల్లారెడ్డి, మాజీ సర్పంచ్ మర్రి మల్లారెడ్డి, సీనియర్ నాయకులు జాలే రామకృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి ట్రైని మైనింగ్ ఫలితాలకి పేపర్‌లో చాలా తప్పులు ఉన్నాయి

### ఎమ్మెల్యే కూనంనేనికి వినతి పత్రం అందజేత



**కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్ న్యూస్) –** సింగరేణిలో మైనింగ్ గ్రాడ్యుయేట్స్ ట్రైనింగ్, మైనింగ్ ఎగ్జాం మేనేజ్మెంట్ ట్రైని మైనింగ్ కీ పేపర్ లో తప్పులు సవరించేలా సమస్యను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు వెళ్లాలని తెలంగాణ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థి యువజన సంఘం ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు కి వినతిపత్రం అందజేశారు.సానుకూలంగా స్పందించిన కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని అభ్యర్థుల సమస్యలన్నిటిని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తానని హామీ ఇవ్వడం జరిగింది. కోట శివశంకర్ మాట్లాడుతూ అనంతరం సింగరేణిలో ట్రైని మైనింగ్ ఫలితాల కి పేపర్ లో చాలా తప్పులు ఉన్నాయని తాము అబ్జెక్షన్స్ పెట్టినప్పటికీ పట్టించుకోకుండా ఫైనల్ ఫలితాలు ప్రకటించారన్నారు. తప్పులు సరిచేసి అసలైన జవాబులకు సరియైన మార్కులు కేటాయించి నిజమైన అర్హుల జాబితా ప్రకటించాలని డిమాండ్ చేసారు. ఈ వినతి పత్రం అందించిన వారిలో మైనింగ్ గ్రాడ్యుయేట్లు సురేందర్, సంతోష్, సాయి, వంశీ, రాజు, యశ్వంత్ రెడ్డి, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

# హైవేలో తమ ఇల్లు పోతున్నాయని మంత్రికి వినతి

**టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్):** వలికొండ – కొత్తగూడెం 930 పి హైవేలో తమ ఇల్లు పోతున్నాయని రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి వినతి పత్రం సోమవారం అందజేశారు. టేకులపల్లిలోని బోడు రోడ్ లో హై వే కు సంబంధం లేకుండా 11 పైగా భవనాలు కొలతలు కొలిచి హద్దులు పెట్టారని వివరించారు. బోడు రోడ్డులో హై వే కు సంబంధం లేకున్నా తమ ఇల్లులు పోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం ఉన్న బోడు రోడ్డును రెండు వైపులా 50 అడుగులు పెట్టి రోడ్ నిర్మిస్తే ఎవరికీ నష్టం ఉండదని విన్నవించారు. వాస్తవంగా నిర్మిస్తున్న హైవే రోడ్డులో ఎవరికీ నష్టం జరగక పోయినా తమకు ఇలా జరగడం ఏంటని మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. స్పందించిన మంత్రి వెంటనే సంబంధిత శాఖ అధికారులను పిలువగా వారు ఎవరు అందుబాటులో లేక పోవడంతో విచారించి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. మంత్రితో పాటు ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్యకు కూడా వినతి పత్రం అందజేశారు. బోడు రోడ్ వివరాలను ఎమ్మెల్యే మంత్రికి వివరించారు.

# రాష్ట్రస్థాయిలో బంగారు పతకాలు సాధించిన కొత్తగూడెం క్రీడాకారులు

## – క్రీడాకారులను పతకాలతో సత్కరించిన ఎమ్మెల్యే కూనంనేని

కొత్తగూడెం, సూర్య (మేజర్‌న్యూస్) – ఈ నెల 19, 20 తేదీల్లో రెండు రోజులు హైదరాబాద్ ఉస్మానియా యూనివర్సిటీలో జరిగిన రాష్ట్రస్థాయి జూనియర్ అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్‌లో కొత్తగూడెం క్రీడాకారులు 4 బంగారు పతకాలు సాధించారు. ఈ మేరకు సోమవారం పతకాలు సాధించిన క్రీడాకారులను కొత్తగూడెం ఎమ్మెల్యే కునంనేని సాంబశివరావు పతకాలతో సత్కరించి అదేవిధంగా జాతీయస్థాయిలో కూడా జిల్లాకు మంచి పేరు తేవాలని అభినందనలు తెలియజేశారు. కొత్తగూడెంకి చెందిన ఏ.వందన డిస్కస్ త్రో, హెపటాది లిన్‌లో రెండు బంగారు పథకాలను, సిహెచ్.వేద(శ్రీ కిడ్స్ జావలింగ్ త్రోలో, ట్రయాత్లనులో రెండు బంగారు పతకాలు, జే.దీక్షిత్ షాట్ పుట్‌లో బంగారు పతకాలు సాధించారు. ఈ కార్యక్రమంలో పతకాలు సాధించిన క్రీడాకారులను రాష్ట్ర అథ్లెటిక్స్ అసోసియేషన్ సెక్రెటరీ కే.సారంగపాణి, జిల్లా సెక్రెటరీ మహిధర్, చుంచుపల్లి మండల కార్యదర్శి వాసిరెడ్డి మురళి, జాతీయ క్రీడాకారులు, చుంచుపల్లి మండలం సిపిఐ పార్టీ కౌన్సిల్ మెంబెర్ ఎండి.బాబ్జి, కొత్తగూడెం అథ్లెటిక్స్ కోచ్ దుంపల మల్లికార్జునరావు, సుష్మభాయ్, జాతీయ క్రీడాకారులు వంశీ, మాన్వితలు అభినందించారు.



## రామాటాకీస్ మహా అన్నదాన ప్రసాదం కార్యక్రమంలో "కోనేరు బ్రదర్స్"





కొత్తగూడెం అర్బన్, సూర్య (మేజర్‌న్యూస్) – వినాయక చవితి నవరాత్రులు సందర్భంగా నవరాత్రులు పూజలు అందుకొని గంగమ్మతల్లి ఒడికి చేరిన అనంతరం అన్నదాన ప్రసాదం కార్యక్రమం సోమవారం నిర్వహించారు. కొత్తగూడెం పట్టణం లోని రామాటాకీస్ ఏరియాలో జరిగిన అన్నదాన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కోనేరు సత్యనారాయణ (చిన్ని), కాంగ్రెస్ జిల్లా నాయకులు లయన్ కోనేరు పూర్ణచంద్రరావులు ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్‌చైర్మన్ రవి రాంబాబు, 22వ వార్డు కౌన్సిలర్ ఎస్కే.మసూద్, తదితరులు పాల్గొన్నారు.

## లెనిన్‌నగర్, మేదరబస్తిలో పోషన్‌అభియాన్



కొత్తగూడెం అర్బన్, సూర్య (మేజర్‌న్యూస్) – పోషన్ అభియాన్-2024 పోషణ మాసం సెప్టెంబర్ 1-30 కార్యక్రమంలో భాగంగా లెనిన్ నగర్, మేదర బస్తి 19వ వార్డులో ఉన్నటువంటి అంగ న్వాడి సెంటర్‌లో సోమవారం పోషన్ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణీలకు శ్రీమంతం, చిన్నపి ల్లలకు అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు. అనంతరం స్థానిక వార్డు కౌన్సిలర్ బండి నరసింహారావు మాట్లాడుతూ అంగ న్వాడిలో ఇస్తున్నటువంటి పోషకాహారంపై పిల్లల తల్లులకు అవగాహన కల్పించి ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఐ.సి.డి.ఎస్ సూపర్వైజర్ సరోజినీ, అంగన్వాడీ టీచర్స్ పి.సత్యవతి, ఎస్.లక్ష్మి, ఆయాలు, వార్డు ఆర్.పి. రాధిక, పిల్లల తల్లులు పాల్గొన్నారు.

## ఉన్నత పాఠశాల విద్యార్థులకు స్పోర్ట్స్ కిట్, దుస్తుల వితరణ

### – అందచేసిన జేఎన్టీయూహెచ్ జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు రంజిత్





జూలూరుపాడు, సూర్య (మేజర్‌న్యూస్) – మండల కేంద్ర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు జెఎన్టీయూహెచ్ రాష్ట్ర జెఏసి అధ్యక్షులు మందా రంజిత్‌కుమార్ స్పోర్ట్స్ కిట్, దుస్తులను సోమవారం అంద చేసారు. పాఠశాల విద్యార్థులు జోనల్ స్థాయి క్రీడల అనంతరం రాష్ట్రస్థాయికి ఎంపికైన సందర్భంగా పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు లక్ష్మి నర్సయ్య చేతుల మీదుగా విద్యార్థిని విద్యార్థులకు అందజేసారు. ఈ సందర్భంగా రంజిత్ విద్యార్థులను అభినందనలు తెలిపారు. పాఠశాలకు తమ కుటుంబ సభ్యుల సహాయ సహకారంతో ఎల్లప్పుడు ఉంటుందని, పలు సేవా కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పనితి గోపాలకృష్ణ, కల్లోజీ వెంకటేశ్వర్లు, శీలం బాబు, తదితరులు పాల్గొన్నారు.

## యుద్ధప్రాతిపదికన పనులు చేసి కాల్వను పునరుద్ధరించాలి....

### -రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

### -నిరంతరాయంగా పనులు పూర్తి చేసి రైతులకు నీళ్లు అందించాలి

### -పాలేరు ఎడమ కాల్వ పునరుద్ధరణ పనులను మంత్రి పరిశీలన





ఖమ్మం, సెప్టెంబర్-23: పాలేరు ఎడమ కాల్వ పునరుద్ధరణ పను లను నిరంతరాయంగా, యుద్ధ ప్రాతి పదికన చేసి పూర్తి చేయాలనీ రాష్ట్ర రెవె న్యూ, హౌజింగ్, సమాచార పౌరసం బంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీ నివాస్ రెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం రాత్రి మంత్రి పాలేరు ఎడమ కాల్వ పునరుద్ధరణ పనులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పనులు చేసే ప్రాంతంలో లైటింగ్ సరిపడేంత లేకపోవడం గమనించిన మంత్రి లైట్లు ఏర్పాటు చేసి పనులు నిరంతరాయంగా చేసి పూర్తి చేయాలనీ ఆదేశించారు. పనులు ఆశించిన మేరకు పురోగతిలో లేకపోవడంతో అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పూర్తి సామర్థ్యం మేరకు పనులు నిర్వహించి కాల్వ పునరుద్ధరణ చేసి రైతులకు సాగునీరు అందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.పనుల పరిశీలన కార్యక్రమంలో మంత్రి వెంట ఇరిగేషన్ అభివృద్ధి సంస్థ చైర్మన్ మువ్వా విజయ్ బాబు, సిఇ విద్యాసాగర్, ఎస్ఇ నర్సింగ్ రావు, అధికారులు, తదితరులు ఉన్నారు.

## సమీక్ష సమావేశం నిర్వహించిన ఎంపీడీవో



తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :- మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో పల్లె ప్రగతి, ఎన్ ఆర్ జి ఎస్ పై సమీక్ష సమావేశం ఎంపీడీవో షేక్ సిలార్ సాహెబ్. ఆధ్వర్యంలో నిర్వహించారు. పారిశుధ్య కార్యక్రమాలు సక్రమంగా నిర్వహించాలన్నారు. కార్యదర్శులు ఎప్పటికప్పుడు రికార్డులను అప్డేట్ చేయాలని, తదితర అంశాలపై సమీక్ష చేసి అధికారులకు సలహాలు సూచనలు చేశారు. గ్రామాలలో నిర్వహిస్తున్న పనులు వంద శాతం పూర్తయ్యేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో షేక్ సిలార్ సాహెబ్, ఎంపీఓ ,ఏపీవో , ఈసీ, పంచాయతీ కార్యదర్శులు, టి ఏ, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## వరద బాధితులకు రూ 25 వేల రూపాయల

### -నిత్యవసరాలు వితరణ :



కల్లూరు సూర్య మేజర్ న్యూస్ సెప్టెంబర్ 23 : కప్పల బంధం గ్రామానికి చెందిన కర్నాటి బ్రదర్స్ వెంకటరెడ్డి విజయబాబు రెడ్డి అశోక్ రెడ్డిలు రూ, 25 వేల రూపాయల విలువ చేసే నిత్యవసర సరుకులను మున్నేరు వరద బాధితులకు సోమవారం కప్పల బంధంలో ఏర్పాటు చేసిన ఒక కార్యక్రమంలో కల్లూరు ఏఎంసి మహిళా చైర్మన్ బాగం నీరజాదేవి దంపతుల సమక్షంలో వారు అందజేశారు ఈ సందర్భంగా దాతలను ఏఎంసి మహిళా చైర్మన్ బాగం నీరజా దేవి ప్రభాకర చౌదరి దంపతులు దాతలను అభినందించారు ఈ కార్యక్రమంలో దాతలు తల్లపు రెడ్డి రత్నాలరెడ్డి జిల్లెళ్ళ శ్రీనివాస్ రెడ్డి కర్నాటి పిచ్చిరెడ్డి శీలం నాగిరెడ్డి బీరవల్లి మధు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

